ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial — 74603
Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఉదయం * *
Regd H 309

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు	రు	రు.
సంవత్సరానికి	38-00	38-00	40-00
అర సంవత్సరానికి	18-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

బ్యాలయిల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 14	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ...	1-20
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ ...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు...
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికిందరాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 7 : సంచిక 87 ★ సికిందరాబాద్ 28-12-1966 బుధవారం ★ 6 పేజీలు : 8 పైసలు

పంజాబ్, హర్యానా, హిమాచల్ ముఖ్యమంత్రుల సమావేశం

వివాద ప్రాంతాల విషయమై పరిశీలనకు కమిటీ నియామకం గురించి కేంద్రం సంప్రదింపులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (యుఎన్ ఐ, పిటిఐ)

సంత్ ఫతేసింగ్‌కు నిరాహారదీక్ష విరమణ సందర్భంగా సూచించిన ప్రతిపాదనను పురస్కరించుకొని, వివాద ప్రాంతాల గురించి వివిధ పక్షాల వాదనలను పరిశీలించేందుకుగాను కమిటీ లేక కమిషన్ నియామకం విషయమై నిర్ణయం గైకొనేందుకుగాను పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని, కేంద్రప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేస్తున్నది.

లోక్ సభ స్పీకర్ శ్రీ హుకుమ్‌సింగ్ నిన్నటి రోజున చర్చలలో అకాలీల నాయకులకు సూచించిన పరిష్కార మార్గం గురించి అమృతసర్ మండి వచ్చిన వార్తలు ఢిల్లీలో అధికార ప్రతినిధి ప్రకటన మధ్యగల పైరుధ్యాలవల్ల కేంద్రప్రభుత్వం ఈచర్య గైకొనవలసిన అవసరత ఏర్పడినది.

సంత్ ఫతేసింగ్ నిరాహారదీక్ష విరమించేయటానికై శ్రీ హుకుమ్‌సింగ్ దిగువ సూత్రాలను సూచించారు.

1. చండీగఢ్, శాస్త్రాబాన్ విషయం ప్రధాని ఇందిరాగాంధీ పరిష్కారం కావాలి.

2. తదితర వివాదప్రాంతాల విషయమై ఉభయపక్షాల వాద ప్రతివాదనలను పరిశీలించి పరిష్కారం చేసేందుకై కమిటీ లేక కమిషన్‌ను నియమించటం జరుగుతుంది.

కమిషన్ లేక, కమిటీని ప్రభుత్వం నియమిస్తుందా లేక, చండీగఢ్ భాషాలతో సహా వివాదాంశాలన్నిటినీ ప్రధాని పరిష్కరిస్తారా అనే విషయం నిన్నరాత్రి అధికారప్రతినిధి ప్రకటన అనంతరం స్పష్టపడలేదు.

చండీగఢ్, శాస్త్రాబాన్‌ల విషయం ప్రధాని ఇందిరాగాంధీ పరిష్కరిస్తారనీ కమిటీ లేక కమిషన్ నియామకం విషయం ముగ్గురు ముఖ్యమంత్రులతో సంప్రదించిన అనంతరం నిర్ణయంజరుగుతుందని నేడు జారీఅయిన అధికార ప్రకటన స్పష్టంచేసింది.

దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకొని శ్రీ హుకుమ్‌సింగ్ చర్చలుజరిపిన అనంతరం నేడు అధికారప్రకటన జారీఅయినది.

శ్రీ హుకుమ్‌సింగ్ రేపు ఉదయం ప్రధానిని కలుసుకొంటారు.

ముఖ్యమంత్రుల సమావేశం వారికి వీలుపడినంత త్వరలో జరుగుతుంది.

గోవధ నిషేధానికి సూత్రప్రాయంగా కేంద్రం అంగీకరించే సూచన

పూరీ శంకరాచార్యకు మునిసుశీల్‌కుమార్ లేఖలో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (యు.ఎన్.ఐ)

పూరీ శంకరాచార్య ఆరోగ్యం క్షీణిస్తుండడం పట్ల ఆందోళన వెలిబుచ్చుతూ సర్వదేశీయ గోరక్షా మహామండలి అధ్యక్షుడు ముని సుశీల్ కుమార్ జగద్గురువుకు లేఖవ్రాశారు.

గోవధ నిషేధసమస్యపై ప్రధానితో తాను ఇటీవల జరిపిన చర్చల గురించి వివరిస్తూ, గోవధను నిషేధించడానికి సూత్రప్రాయంగా కేంద్రప్రభుత్వ అంగీకారాన్ని తెలియజేస్తూ త్వరలోనే ప్రకటన చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

"మీ ఆరోగ్యం గురించి దేశప్రజలు అందరూ ఆందోళన చెందుతున్నారు" అని కూడా ఈ లేఖలో పేర్కొన్నారు.

కోర్కెలు తీర్చగలమని లిఖితపూర్వక హామీ ఉన్నట్లు సంత్ వెల్లడి

అమృతసర్, డిసెంబర్ 27 (యు. ఎన్. ఐ)

తన నిరాహారదీక్షకు కారణమైన కోర్కెలన్నిటిని తీర్చగలమని లిఖితరూపంగా హామీ తనకులందినదని అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ నేడిక్కడ వెల్లడించారు.

అయితే ఆ విధంగా లిఖితరూపంలో హామీ ఇచ్చినదెవరో వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

చండీగఢ్ తుదకు పంజాబ్‌కే లభించగలదనీ, ఈ విషయంలో తనకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు చాలునని దృఢంగా విశ్వసిస్తున్నట్లు సంత్ ఫతేసింగ్ తెలిపారు.

ఇప్పటి పంజాబ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించటం గురించి తన కోర్కెలను పురస్కరించుకొని ప్రభుత్వంతో అకాలీదళ్‌కు ఏర్పడిన సంఘర్షణ "విచారకరమైన, ఉద్రిక్త" ఘట్టం. శాంతియుతంగా ముగిసిందని ఆయన అన్నారు.

"నేను మూడు కోర్కెలుకోరాను. పరిపాలనా విషయంలో హర్యానాతో ఉమ్మడి ఏర్పాట్లు తెగతెంపులు కావాలని కోరాను. అది జరగింది".

"ఇదివరలో పంజాబ్‌లో చేర్చకుండా వదలివేసిన ప్రాంతాలను అందులో కలపాలనే విషయమై పరిశీలనకు నివుణుల సంఘం ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది. చండీగఢ్, శాస్త్రా విషయమై నిర్ణయానికి ప్రధాని బాధ్యత చేపట్టారు." అని ఆయన వివరించారు.

అకాలీదళ్ తరపున ఎన్నికల ప్రచారం జరపటం తన తదుపరి కార్యక్రమమనీ, అయితే తన ఆరోగ్యం సరిగా లేనందున వెంటనేపర్యటన ప్రారంభించజాలననీ ఆయన అన్నారు.

నిరాహారదీక్షా విరమణ సమయంలో అకాలీతన్ వెలువల జరిగిన రభసను ప్రస్తావిస్తూ, కోర్కెల సాధనకంటే సంత్, ఆయన అనుయాయులు మరడించడంలో ఆసక్తిగలవారు కొందరు ఉండవచ్చునని ఆయన అన్నారు.

10 రోజుల నిరాహారదీక్షనల్లజలులు చేసిందనీ, కొన్నాళ్ళపాటు స్వర్ణ మందిరంనుండి వెలువలికి వెళ్ళలేనంత బలహీనంగా ఉన్నాననీ ఆయన తెలిపారు.

తనకు ఈ ఉద్యమంలో సహకరించి, బలపరిచిన రాజకీయ పక్షాలకు, తదితర సంస్థలకు, వ్యక్తులకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

సిక్కుల సమైక్యత పరిరక్షింపబడగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

ప్రధాని ఇందిరాగాంధీ తిర్పు మీకు అనుకూలంగా ఉండగలదని ఎలా చెప్పగలరని ప్రశ్నించగా, "చండీగఢ్ గురించి ప్రధాని వైఖరి ఇటీవలిపత్రికాగోష్ఠిలో వ్యక్తపడిన విషయం మీకు తెలిసినదే" అని ఆయన అన్నారు.

"అదిగాక, చండీగఢ్ పంజాబ్‌కు లభిస్తుందని అకాలీపీఠంపై సర్దార్ హుకుమ్‌సింగ్ ప్రమాణ పూర్వకంగా హామీ ఇచ్చారు" అనిఆయన వెల్లడించారు.

ప్రశ్న:-ప్రభుత్వ వాగ్దానాలలోమీకు నమ్మకం ఉన్నదా?

సమా:-ప్రభుత్వ వాగ్దానాలను విశ్వసించటం విశ్వసించకపోవటమనే ప్రసక్తే ఉత్పన్నంకాదు. వాగ్దానాలు, హామీలనే వాటికి కొంత అర్థం. విలువఉన్నదికదా.

ప్రశ్న:-మీ అభ్యర్థనలు తెల్లించడానికి ఎంతకాలం పడుతుంది?

సమాధానం:- "త్వరగా" అని చెప్పటం జరిగింది.

ప్రశ్న:- లిఖిత పూర్వకమైన హామీ ఉన్నదా?

సమాధానం:- అవును, ఉన్నది.

అట్టలిఖితపూర్వకమైనహామీలు ఎవరు ఇచ్చారనే విషయం పేర్కొనటానికి నిరాకరిస్తూ అని "సంపూర్ణమైనవి.

(మిగతా 6వ పేజీలో)

చవాన్‌తో హర్యానా ముఖ్యమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (యు.ఎన్.ఐ)

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భగవత్ దయాళ్ శర్మ నేడు ఇక్కడ కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను కలిసి ఆయనతో కొంతసేపు చర్చలు జరిపారు.

సంత్ ఫతేసింగ్ నిన్న అంగీకరించిన ప్రతిపాదనలను గురించి వీరు ఉభయులు చర్చించినట్లు తెలిసినది.

ప్రధాని ఇందిర షిల్లాంగ్ సందర్శన

షిల్లాంగ్, డిసెంబర్ 27 (పి. టి. ఐ)

అస్సాం రాష్ట్ర రాజధాని నగర సందర్శనకై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడికి వచ్చారు. ఇక్కడ ఆమె మూడు గంటలసేపు ఉంటారు, అఖిలపక్ష పర్వత ప్రాంతనాయకులు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగించిన తరువాత, ఆ నాయకులతో ఆమె చర్చలు జరుపుతారు.

ఆమె వెంట ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా కూడా ఉన్నారు.

కోర్కెలు తీర్చగలమని లిఖితపూర్వక హామీ ఉన్నట్లు సంత్ వెల్లడి

అమృతసర్, డిసెంబర్ 27 (యు. ఎన్. ఐ)

తన నిరాహారదీక్షకు కారణమైన కోర్కెలన్నిటిని తీర్చగలమని లిఖితరూపంగా హామీ తనకులందినదని అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ నేడిక్కడ వెల్లడించారు.

అయితే ఆ విధంగా లిఖితరూపంలో హామీ ఇచ్చినదెవరో వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

చండీగఢ్ తుదకు పంజాబ్‌కే లభించగలదనీ, ఈ విషయంలో తనకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు చాలునని దృఢంగా విశ్వసిస్తున్నట్లు సంత్ ఫతేసింగ్ తెలిపారు.

ఇప్పటి పంజాబ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించటం గురించి తన కోర్కెలను పురస్కరించుకొని ప్రభుత్వంతో అకాలీదళ్‌కు ఏర్పడిన సంఘర్షణ "విచారకరమైన, ఉద్రిక్త" ఘట్టం. శాంతియుతంగా ముగిసిందని ఆయన అన్నారు.

"నేను మూడు కోర్కెలుకోరాను. పరిపాలనా విషయంలో హర్యానాతో ఉమ్మడి ఏర్పాట్లు తెగతెంపులు కావాలని కోరాను. అది జరగింది".

"ఇదివరలో పంజాబ్‌లో చేర్చకుండా వదలివేసిన ప్రాంతాలను అందులో కలపాలనే విషయమై పరిశీలనకు నివుణుల సంఘం ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది. చండీగఢ్, శాస్త్రా విషయమై నిర్ణయానికి ప్రధాని బాధ్యత చేపట్టారు." అని ఆయన వివరించారు.

అకాలీదళ్ తరపున ఎన్నికల ప్రచారం జరపటం తన తదుపరి కార్యక్రమమనీ, అయితే తన ఆరోగ్యం సరిగా లేనందున వెంటనేపర్యటన ప్రారంభించజాలననీ ఆయన అన్నారు.

నిరాహారదీక్షా విరమణ సమయంలో అకాలీతన్ వెలువల జరిగిన రభసను ప్రస్తావిస్తూ, కోర్కెల సాధనకంటే సంత్, ఆయన అనుయాయులు మరడించడంలో ఆసక్తిగలవారు కొందరు

బీహార్‌లో 1000 మంది కాంగ్రెస్‌వాదులు పార్టీ నుండి నిష్క్రమించే సూచన

పాట్నా, డిసెంబర్ 27 (పి. టి. ఐ.)

"జనరల్ ఎన్నికలలో పోటీచేయడానికి పార్టీ టికెట్లు వంపిణీలో అవలంబించిన పిచ్చిధోరణి హితమైన పద్ధతి దృష్ట్యా" తమ భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించుకొనే నిమిత్తం బీహార్ కాంగ్రెసు వాదులు సుమారు వెయ్యిమంది నేడిక్కడ సమావేశం అయారు.

శాసనమండలి సభ్యుడు, బీహార్ పి. సి. సి. మాజీ అధ్యక్షుడు అయిన మహామాయ ప్రసాద్ సిన్హా ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. నేటి సమావేశంలో తుదినిర్ణయం తీసుకుంటారు.

నేటి సమావేశంలో ప్రతిపాదించే తీర్మానం ముసాయిదాను రూపొందించడానికి శ్రీ సిన్హా అధ్యక్షతను కొమ్మిది మంది సభ్యులతో కూడిన ఉపసంఘాన్ని ఏర్పాటు చేసారు.

శ్రీ సిన్హా, అతర్వాత పత్రికావాతినిధులతో మాట్లాడుతూ, ఇంత వరకూ తుది నిర్ణయం జరగనప్పటికీ, కాంగ్రెస్ నుండి వైదొలగడానికే పెక్కు మంది సుముఖత ప్రదర్శిస్తున్నారని చెప్పారు.

ఈ సమావేశానికి హాజరైన వారిలో దాదాపు 50 మంది శాసన సభ్యులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయిలో "జన కాంగ్రెస్ స్థాపనాపథకాల గురించి విలేకరులుఅడిగిన ప్రశ్నలను దాటవేస్తూ, నేటి సమావేశంలో వచ్చిన 24 పైచిలుకు తీర్మానాలను ఉపసంఘం రేపు పరిశీలించి తర్వాత ఈ విషయం నిర్ణయం కాగలదని శ్రీ సింగ్ చెప్పారు.

ఎన్నికలలో పోటీ చేయడంలేదని జీవరాజ్ మెహతా ప్రకటన

లండన్, డిసెంబరు 27 (యు.ఎన్.ఐ)

బ్రిటన్‌లో భారత హైకమిషనర్ పదవినుండి విరమించుకుంటున్న డాక్టర్ జీవరాజ్ మెహతాజనరల్ ఎన్నికలలో పోటీ చేయబోవడం లేదు.

డాక్టర్ మెహతా లండన్ నుండి నిన్న ఇక్కడకు వచ్చారు. ఆయన నేడు పత్రికావాతినిధులతోమాట్లాడుతూ, తను తిరిగి రాజకీయాలలో ప్రవేశించబోతున్నట్టు సూచిస్తున్న వార్తలు నిరాధారమైనవని అన్నారు.

హైకమిషనర్ పదవివిరమణ అనంతరం, మూడునెలలు నెలవులోఉన్నందున ఎన్నికలలో పోటీచేయడమన్న ప్రసక్తే లేదని డాక్టర్ మెహతా చెప్పారు. ఆయనకు పెక్కు సంస్థలతో సంబంధం ఉన్నందున, ఆ వ్యవహారాలలో ఆసక్తి చూపుతారని అనుకుంటున్నారు.

అనావృష్టికి గురియైన మన దేశ ప్రజలను తోడ్పడండి

విరాళాలను నగదు రూపంలో కానీ వస్తురూపంలో కానీ

ప్రధాన మంత్రి
కరువు సహాయకనిధి
కాబినెట్ సెక్రటేరియట్,
రాష్ట్రపతిభవన్, న్యూఢిల్లీ-4

అలజడులను తప్పించుకొని శాంతియుత దీక్షలను పట్టించుకోని ప్రభుత్వం

పూరీ పీఠాధిపతి నిశిత విమర్శ

పూరీ, డిసెంబరు 27 (పి. టి. ఐ) (యు. ఎన్. ఐ)

నేటికి 58 రోజుల నుండి నిరాహారదీక్ష జరుపుతున్న పూరీ పీఠాధిపతి జగద్గురు శ్రీశంకరాచార్య నేడొకప్రకటన ప్రకటనచేస్తూ, "సంత్ ఫతేసింగ్ నిరాహారదీక్షవట్ల, గోవధ నిషేధ సమస్యపై పాధువులు జరుపుతున్న నిరాహార దీక్షవట్ల ప్రభుత్వం విభిన్న ధోరణులను అవలంబిస్తుండడంవల్లమాలక్ష్య సాధనకోసం ప్రస్తుతం మేము అవలంబిస్తున్న మార్గాలను మార్చుకోవడం గురించి ఆలోచించక తప్పని పరిస్థితి ఏర్పడిం"దనిపేర్కొన్నారు.

అయితే "మా లక్ష్య సాధన కోసం మేము సంఘ విద్రోహచర్యలకు గాని, హింసాత్మక చర్యలకు గాని పూనుకోబోము. కాని ఇతర మార్గాలు అవలంబించే స్వాతంత్ర్యం మాకుంది" అని కూడా ఆయన అన్నారు.

సంత్ ఫతేసింగ్ నిరాహారదీక్షా విరమణపై వ్యాఖ్యానిస్తూ, ఆయన కోరికలను తీర్చడానికి ప్రభుత్వం మాటికిమాటు పాక్షు అంగీకరించడం వల్లనే ఆయన తన దీక్షను విరమించారని శ్రీ శంకరాచార్య అన్నారు.

"మా సమస్యపై మాత్రం మాతో మాటాడడానికికూడా ప్రభుత్వం అంగీకరించడంలేదు. బలమున్న వాళ్ళదే రాజ్యమనీ, హింసాత్మక చర్యలకు పూనుకొంటామన్న వారికిప్రభుత్వం భయపడుతుందని మాత్రమే ఇది రుజువు చేస్తున్నది. అహింసావాదులైన సాధువులను పరిపాలనలు లక్ష్యపెట్టరు"అని కూడా శ్రీ శంకరాచార్య పేర్కొన్నారు.

డాక్టర్ల ప్రకటన

జగద్గురువును నేడు పరీక్షించిన డాక్టర్లు చేసిన ప్రకటనలో స్వామిజీ డిసెంబర్ 25 నాటికంటె నేడు మరింత బలహీనంగా కనపడుతున్నారనీ, ప్రతి చిన్న కదలిక కూడా ఆయనకు బాధ కలిగిస్తున్నదనీ, శరీరం మెత్తపడడం కూడా అధికమైందనీ పేర్కొన్నారు.

పూజాదికాలను కొంతవరకు తగ్గించుకోవాలని డాక్టర్లు పలుమా ఇచ్చినప్పటికీ శ్రీ శంకరాచార్య నేటి ఉదయం నిత్య పూజాదికాలు కొంతసేపు నిర్వర్తించారు.

జగద్గురువు నిన్న రాత్రి అతికష్టంగా రెండు గంటలసేపు నిద్రపోగలిగారు. ఆయన బరువు నేడు 43.05 కిలోగ్రాములు ఉంది.

స్వామి శాంతవీర స్వామీజీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 యుఎన్ ఐ

రాష్ట్రపతి విజ్ఞప్తిని పురస్కరించుకొని నిరాహారదీక్షను విరమించవలసిందిగా పూరీ శంకరాచార్యకు అఖిలభారత సాధుసేవా సమాజం అధ్యక్షుడు శ్రీ శాంతవీరస్వామీజీ నేడు విజ్ఞప్తి చేసారు.

పెద్దల అభిప్రాయాలను మన్నించాలని మన హైందవ సంస్కృతి సాంప్రదాయాలు నొక్కి చెబుతాయని శాంతవీరస్వామీజీఒకప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రపతివిజ్ఞప్తినే శంకరాచార్యుల వారు పాటించకపోతే, స్వాములవారి ప్రలోభాలను సామాన్య ప్రజలు ఎలా పాటించగలరని ఆ ప్రకటనలో స్వామిజీ ప్రశ్నించారు.

గోవధ నిషేధానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినది గనుక శంకరాచార్యులవారు దీక్ష విరమించాలని శాంతవీరజీ విజ్ఞప్తి చేసారు.

హరియానానుండి సందా పోటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (యుఎన్ ఐ)

మాజీ హోమ్‌మంత్రి గుల్జారీలాల్ నందా హర్యానాలోని కైథాల్ నియోజకవర్గంనుండి లోక్ సభకు పోటీచేస్తారు.

నందా ఇదివరకు రెండు ఎన్నికలలో గుజరాత్‌లోని శబరకాంత నియోజకవర్గంనుండి పోటీచేసి గెలిచారు.

హర్యానానుండి లోక్ సభకు అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థుల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం నేడు ప్రకటించినది.

జనవరి నెలలో కొత్త నాల్గవ ప్రణాళికకు తుది రూపకల్పన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 27

రాష్ట్ర నాలుగవ పంచవర్ష ప్రణాళికకు వచ్చే జనవరి నెలలో తుదిరూప మిస్తారని తెలుస్తున్నది.

జనవరి నెలలో ప్లానింగ్ కమిషన్ ప్రతినిధి ఒకరు ఇక్కడికి వచ్చి రాష్ట్ర ప్లానింగ్ శాఖాధికారులతో చర్చలు జరుపుతారు. చర్చల అనంతరం ప్రణాళిక తుదిరూపం ఎలా ఉండాలనే విషయమై నిర్ణయాలుజరుగుతాయి.

ఇంతవరకు ప్రణాళికలో ఏయేశాఖకు ఎంతెంత కేటాయించాలో స్థూలంగా మాత్రమే నిర్ణయమైనదనీ, ప్రణాళికలో చేర్చే వివిధ పథకాలలో దేనికి ఎంతెంత మొత్తం కేటాయించాలనే విషయంలో వివరాలు ఇంకానిర్ణయం కావలసి ఉన్నదనీ తెలుస్తున్నది.

ప్లానింగ్ కమిషన్ ప్రతినిధి హైదరాబాద్‌కు వచ్చి చర్చలు జరిపిన అనంతరం రూపొందించే ప్రణాళిక తుది రూపాన్ని రాష్ట్ర మంత్రివర్గం లాంఛనంగాఆమోదించవలసి ఉంటుంది.

రాష్ట్రాభివృద్ధికి సమైక్య కృషి
పంజాబ్ ప్రజలకు సంత్ ఉద్బోధ

అమృత్‌సర్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

తమ సామరస్యాన్ని "వంక" వమైక్యతను పటిష్టం చేసుకొనడం ద్వారా నవ పంజాబ్ నిర్మాణానికి పడుము కట్టాలని సంత్ ఫతేసింగ్ నేడు పంజాబ్ ప్రజల నుద్బోధించారు.

"ఒక దశలో ప్రభుత్వం మన కోర్కెలను పరిశీలించడానికి కూడా ముందుకు రాలేదని." సంత్ ఫతేసింగ్ తన దీక్షా విరమణకు జారీచేసిన పరిస్థితులను వివరిస్తూ గురుముఖలో జారీచేసిన ప్రకటనలో చెప్పారు.

ఎస్. జి. ఓ. ల సంఘం కార్యదర్శి అమోస్ నిరాహార దీక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 27

హైదరాబాద్ ఎస్.జి.ఓ.ల కేంద్ర సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ కె. ఆర్ అమోస్ నేటి ఉదయం సెక్రటేరియట్ ఎదుట నిరాహారదీక్ష ప్రారంభించారు.

ప్రభుత్వ సిబ్బంది కోర్కెలసమస్యపై ఆయన నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వాలన్న ఎస్. జి. ఓల కోర్కెలను ప్రభుత్వం త్రోసివేసినందున శ్రీ అమోస్ నిరాహార దీక్షకు పూనుకున్నారు.

జనవరి మొదటివారం లోగానే కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయంపూర్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (యుఎన్ ఐ)

లోక్ సభకూ, రాష్ట్ర అసెంబ్లీలకూ అభ్యర్థుల నిర్ణయం జరగకుండా ఉన్న స్థానాల అభ్యర్థుల జాబితాను కేంద్ర ఎన్నికల సంఘ సమావేశం ముగిసిన తరువాత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ మద్రాసుకు బయలు దేరడానికి ముందే ప్రకటిస్తారు.

వచ్చేజనరల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేయడాన్ని కేంద్ర ఎన్నికల సంఘం జనవరి మొదటి వారంలోనే పూర్తి చేస్తుంది.

శ్రీ కామరాజ్ తన నిర్ణయం ప్రకటించడానికి ముందు అనేకస్థానాల విషయంలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను, పి. సి. సి. అధ్యక్షులను, ఇతర నాయకులను సంప్రదిస్తారు.

గత ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోయిన స్థానాలలో ఈసారి మరింత బలంగల అభ్యర్థులను నిర్ణయించాలనే తలంపుతోమా, అభ్యర్థుల విషయంలో రెండు వర్గాలమధ్య అంగీకారంకుదరక పోవటంవల్ల మా చాలా సందర్భాలలో కొన్ని స్థానాలగురించి నిర్ణయం గైకొనకుండా కేంద్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది.

ఈ విధంగా ఇంకా అభ్యర్థులనిర్ణయం జరగకుండా ఉన్న స్థానాలు మొత్తం 140. ఉత్తర ప్రదేశ్‌లోనే అత్యధిక స్థానాలగురించి నిర్ణయం జరగవలసి ఉంది. ఇలాగే 25 లోక్ సభ స్థానాలకు కూడా అభ్యర్థుల నిర్ణయం జరగవలసి ఉంది.

ఇతర రాష్ట్రాలలో అభ్యర్థుల నిర్ణయంలో పెద్ద ఇబ్బందేమీ కలుగకపోవచ్చునని, ఉత్తరప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్‌లలో కొందరు అభ్యర్థుల గురించి ఉభయవర్గాల మధ్య తీవ్ర అభిప్రాయభేదాలు ఉన్నాయి.

భారత పడవలను అమ్ముకోడానికి పాక్ యత్నం

ఢాకా, డిసెంబర్ 27 (రాయిటర్)

1965 సెప్టెంబర్ పోరాటం సమయంలో పాకిస్తాన్ స్వాధీనపరచుకున్న 190 భారతీయ పడవలను పాకిస్తాన్ స్థానిక కౌంకంపెనీలకు అమ్మదలచినట్లు నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు.

ఈ పడవలు 40 నుండి 50 సంవత్సరాల పాతవి. వీటిని ఇదివరకే తూర్పు పాకిస్తాన్. అధికారులకు అప్పగించారు.

పాఠకులకు విజ్ఞప్తి

ప్రస్తుతం న్యూస్ ప్రింటు, మరియు ఇతర ముడి పదార్థాల ధరలు పెరిగిపోయినందువల్ల ఉత్పత్తి విలువ పెరిగిపోయింది. తదనుగుణంగా వార్తా పత్రికలు అనేక సమస్యలు ఎదుర్కొంటూ పత్రిక ముద్రణ జరుపవలసివస్తోంది. ఈ కారణాలవల్ల ప్రస్తుత "ఆంధ్రభూమి" ధర కొనసాగించడం దుస్తరమౌతున్నది.

అందువల్ల ది. 1-1-1967వ తేదీ నుండి "ఆంధ్రభూమి" ధర మామూలు రోజుల్లో 10 పైసలు, ఆదివారాలు 18 పైసలకు పెంచడమైనది. గనుక ది. 1-1-67వ తేదీ నుండి చందారేట్లు ఈ దిగువ వివరించిన విధంగా ఉంటాయి.

చందా వివరములు

	ఏజంటు ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విమానం ద్వారా రు.
నెలకు	8-30	—	—
మూడు నెలలకు	10-00	11-50	13-25
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
సంవత్సరానికి	40-00	44-00	50-00

పై చందా రేట్లు ది. 31-12-66వ తేదీలోగా మా వద్ద చందాదారులుగా నమోదు అయినవారికి మాత్రం వర్తించవు.

ఇట్లు
సర్క్యులేషన్ మేనేజరు

పంచాంగం

బుధవారం, డిసెంబర్ 28

స్వస్తి శ్రీ చాంద్రమాన విరోధి సంవత్సర మార్గశిర కృష్ణ పాడ్యమి రాత్రి గం 9-44 నిముల వరకు తదుపరి విదియ ఆర్ద్రమధ్యాహ్నం గం 12-56 నిముల వరకు తర్వాత పునర్వసు వర్జ్యం రాత్రి గం 12-24 నిముల నుండి గం 1-56 నిముల వరకు.

బోధలగువారు మత్సరపూర్ణమతులు
ప్రబలగర్వాంధపూరితుల్ ప్రభువు లన్న
ఇతరమనుజు లజోధోపహతులు గాన
భావమున జీర్ణమయ్యె సుభాషితంబు

ఆంధ్రభూమి

బుధవారం, 28 డిసెంబర్ 66

వికిరమైన స్వరవేళ-[2]

ఉన్నపాటున ఉవ్వెత్తుగా లేచి కేంద్రప్రభుత్వాన్ని తల్లడిల్లచేసిన పంజాబ్ రాజకీయ కెరటం తుదిఘడియలో మాయాజాలంవలె హరించిపోయింది. భీష్మ ప్రతిజ్ఞ వూనిన సంత్ ఫతేసింగ్ గారికీ కేంద్రానికీ ఉభయతారకమైన ఒప్పందం కుదిరింది. ఆ మేరకు దేశంలో అందరూ సంతోషిస్తారు; అందరూ కోరేది శాంతి సామరస్యాలే గదా!

ఇంతకూ జరిగినదేమిటి అని పరిశీలిస్తే ఎవరి నిర్ణయాలకు వారు రావచ్చు. ఆత్మాహుతి అనే ప్రతిజ్ఞ వరకూ సంత్ ఫతేసింగ్ గారిని నడిపించిన గడ్డు సమస్య లేమిటి? సామాన్యులకు అర్థం కావు. హఠాత్తుగా అవి ఎలా పరిష్కారం అయాయి? అంతకంటె అర్థం కావు. తుది ఘడియ ఒప్పందం మొదటిలోనే తుదరడానికి అవరోధాలనేవి ఏకోశానా లేవు. ఐనప్పటికీ కేంద్ర ప్రభుత్వాన్ని, దేశాన్ని, కదలించివేసిన సంఘటన జరిగింది.

దేనికోసం? భారత రాజకీయాల విలక్షణత అందులోనే ఉంది. అసలు సమస్య రెండుమూడు తాలూకాల భవితవ్యమూ, భాక్రా ప్రాజెక్టు యాజమాన్యమూ, చేర్యేరు గవర్నరులూ—అనేవీ కావు. అవే అయితే సులభంగానే పరిష్కారమయేవి. తనకున్న బలం ఎంతో గట్టిగా ప్రదర్శించడం అవసరమని సంత్ ఫతేసింగ్ గారు భావించారు. పరిపూర్ణ విజయాన్ని సాధించారు.

కేంద్ర ప్రభుత్వపు వ్యవహారాన్ని నిరూపించారు. పైకి ఎన్ని కబుర్లు చెప్పినా, అనుల్లంఘనీయమైన ఒకానొక సూత్రాన్ని కేంద్రం విధిగా పాటిస్తుంది. బలవత్తర వర్గం అనేవరికి కేంద్రానికి ఎనలేని గౌరవం. భయం అనుకున్నా అసత్య ప్రవచనదోషం మనకు ఎంతమాత్రమూ అంటదు. బలప్రదర్శనను కేంద్రం భక్తిప్రపత్తులతో ఆరాధిస్తుంది. సిద్ధాంతాలతో నైతిక విలువలతో నిమిత్తం లేదు. బలప్రదర్శనకు లొంగినట్లు మరిదేనికీ లొంగదు.

ఆ పద్ధతి కూడా ఒకరకమైన రాజ్యతంత్రం. కాదనడం ఎవరితరమూ కాదు. చరిత్రలో ఎన్ని వేల సంవత్సరాలు గడచినా, బలాన్ని మించిన నైతిక సూత్రం యింతవరకూ ఏమున్నది? చరిత్రలో ఎక్కడా కనబడదు. ఒకానొక ఉద్యమం సహేతుకమా, నిర్హేతుకమా అని ఆలోచించి నిర్ణయాలు తీసుకునే శక్తి అగ్రరాజ్యాలకే లేనప్పుడు, అర్భకమైన మన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎక్కడ నుండి వస్తుంది?

కేంద్రాన్ని విమర్శించడం గాక, సమర్థించడం సమంజసం. అనాది సూత్రాన్ని అనుసరించడంలో ఆక్షేపణ ఏమున్నది? బలవంతులను ముందు సంతృప్తి పరచి ప్రసన్నులను చేసుకోవాలి. లేకపోతే చిక్కులు వస్తాయి. అందుకే బాహ్యంగా ఎంత గంభీరంగా ఉన్నా, ఒత్తిడులకు లొంగబోమని ఎంతగా నొక్కి వక్కాణించినా, బలవంతుల సంగతి ముందు చూడాలి. పూరీ శంకరాచార్యులను అరెస్టు చేసినా, పూర్తిగా ఉపేక్షించినా, నిరాహార దీక్ష విరమిస్తే తప్ప సంప్రదింపుల ప్రసక్తి లేదని హెచ్చరించినా, యిబ్బంది లేదు. ఆయన గురించి పట్టించుకునేవారెవరు? తక్కిన శంకర మఠాధిపతులే పట్టించుకోవడం లేదు. వారంతా హాయిగా పర్యటనలు జరుపుతూ, మృష్టాన్నాలు ఆరగిస్తూ, కట్నాలు స్వీకరిస్తూ సుఖంగా ఉన్నారు. సాటిమఠస్థులే పూరీస్వామి చర్యను దూషిస్తున్నారు.

ఇందులో ఎవరి చర్య ఉదాత్తం, ఎవరిది అనుదాత్తం—అని పరిశీలించడం వృథా శ్రమ. కేంద్రం ద్వంద్వ విధానాన్ని అనుసరిస్తున్నదని విమర్శించడం అంతకన్నా వ్యర్థం. ఎందుకు అనుసరించకూడదు? బలం ఒక్కటే పరమోత్కృష్టమైన నైతిక విలువగా చలామణీ అవుతున్న కాలంలో ఒకటే కాదు, పదిరకాల విధానాలుంటాయి. తప్పేముంది?

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్దిష్టమైన ధ్యేయాలు ఉన్నాడు నైతిక విలువల ప్రసక్తి వస్తుంది. పదవీ సంరక్షణ ఒక్కటే ఏకైక ధ్యేయమైనప్పుడు? కొత్త రకపు విలువలు ఆచరణలోకి వస్తాయి. ఇంచుమించు సమస్త ప్రపంచ రాజ్యాల నుండీ అర్థాన్నీ (అనగా ధనం) ఆహారాన్నీ యాచిస్తున్నాము. దీర్ఘకాల యాచకులకు అంతరాత్మ కొడిగట్టిపోతుందనేది సర్వవిదితం. అదే విధంగా ఆత్మవిశ్వాసం కూడా సడలిపోతుంది. సహాయం చేయని వారిని తిడతాము; స్వయంకృషి క్రమంగా హరించిపోతుంది. నిరర్థకమైన సిద్ధాంత చర్చలతో కాలక్షేపం చేయడం. జాతిజనులకూ, ఖండాంతర రాజ్యాలకూ నీతిబోధ చేస్తూండడం. నాయకులకు ఏకైక కార్యక్రమంగా మిగులుతుంది. అతివాగుడు ఆలోచనాశక్తిని హరింప చేస్తుంది.

అందుకనే పాలకవర్గం నేడు సమస్తవిలువలకూ అతీతంగా ఉంటూ, ఎన్నికలకు అభ్యర్థులను ముస్తాబు చేయడంలో నిమగ్నమైంది. ఎన్నికలు నిధిగా అవసరమే. ఐతే, లక్ష్యసాధనకు అవి ఉపకరణంగాని బాటికపై ధ్యేయం కాదుగదా! కేవలం అవే ధ్యేయమై, లక్ష్యాలు (ఎన్నికైనా ఉంటే) మరుగు పడితే—విజయం దేనికి? అగ్ర పీఠాలను ఆక్రమించుకున్న వారు ఆలోచించడం లేదు. విజయం కోసం అన్ని విలువలనూ భగ్నం చేస్తున్న అధికార పార్టీ కాంగ్రెస్‌ను ఓడించడమొక్కటే ప్రతి ప్రజాలు పెట్టుకున్న ధ్యేయం,—రెండూ అల్పచేరణతే. నేడు ఈ ఘట్టం దగ్గరకు వచ్చి జాతి ఆగింది. మార్గాంతరాన్ని ప్రజలే ఆలోచించాలి. యథాశక్తి పరిశీలించుదాము.

రాజకీయ పర్యావలోకనం

"విప్లవం" పేరిట చైనాలో సాగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు

చైనాలో నేడు జరుగుతున్న "సాంస్కృతిక విప్లవం" "శ్రామిక ప్రజా ఉద్యమమని" అది "సోషలిస్టు వ్యతిరేక శక్తులకు, బూర్జువా వర్గంగా మారిపోయిన నిరంకుశాధికారులకు" వ్యతిరేకంగానే ఉద్దేశించబడిందని పెకింగ్ ప్రచారం చేస్తున్నది. కాని ఆశ్చర్యం ఏమంటే "శ్రామిక ప్రజా ఉద్యమం" అని చెప్పుకొనబడుతున్న యీ ఉద్యమంలో కార్మిక వర్గం గాని, పందలాది రైతులు గాని పాల్గొనడంలేదు. అంతే కాదు, ఆ ఉద్యమాన్ని నడపడానికి శ్రామిక వర్గానికి అవకాశం ఇవబడటం లేదు. కార్మికులకు, రెడ్‌గార్డు దళాలకూ మధ్య సంఘర్షణలు కూడా చాలా జరుగుతున్నాయి.

కార్మిక, కర్షక ప్రజాసీకం "సాంస్కృతిక విప్లవం"లో పాల్గొనడమంటే ఇంకా ఎక్కువ కష్టపడి పని చేయడం. మావోసే-టుంగ్ రచనలను బాగా అధ్యయనం చేయడమేనని చైనా నాయకులు అంటున్నారు. అయితే ఏ పరిస్థితిలో, ఏ అవకాశాల దృష్ట్యా చైనా ప్రజలు ఇంకా ఎక్కువ కష్టపడాలని వారి నాయకులు చెబుతున్నారు? అనేది ప్రశ్న.

ముఖ్యమైన యీ సమస్యపట్ల మావోసే-టుంగ్, ఆయనను నమ్మిన హితులు అవలంబించే దృక్పథం సోషలిజానికి, చైనా కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా వున్నాయనే విషయాన్ని ఈ "సాంస్కృతిక విప్లవ" కాలంలో జరిగిన సంఘటనలే తెలియజేస్తున్నాయి.

అపూర్వ ప్రచారం

చైనాలో ఈ "సాంస్కృతిక విప్లవ" కాలంలో జరుగుతున్నంత ప్రచారం అంతకు ముందెన్నడూ జరిగి వుండలేదు. "పరిశ్రమలలో పనిచేసేవారు తాచింగ్ చమురు పనివారినుండి నేర్చుకోవాలి వ్యవసాయ రంగంలో పనిచేసే వారు తాచెఉత్పత్తిబృందంనుంచి నేర్చుకోవాలి దేశప్రజలంతా ప్రజా విమోచన సైన్యం నుండి నేర్చుకోవాలి" అనేనినాదం 1964 నుండి విరివిగా ప్రచారంచేయబడుతోంది. ఆగస్టు నెలలో జరిగిన చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘ 11వ ప్లీనరీ సమావేశం ఆ నినాదాలకు అధికార ముద్రవేసింది. "గత నాలుగు సంవత్సరాలలోనూ చైర్మన్ మావోసే-టుంగ్ చెప్పిన వివేకవంతమైన ప్రధాన సూత్రాలపైనే ఆ నినాదాలు ఆధారపడివున్నాయి" అని ప్రకటించింది. పాంఘిక ఉత్పత్తి విధానంవల్ల, ప్రజల జీవనవ్యయ ప్రమాణాలవల్ల చైనా నాయకుల అభిప్రాయాలు ఏమిటో ఆ నినాదాలు స్పష్టం చేస్తాయి.

చైనా పత్రికల వార్తలను బట్టి తాచింగ్ చమురు పనివారి బృందం, తాచె వ్యవసాయ ఉత్పత్తిబృందం, తమ జీవిత పరిస్థితులు మెరుగు అవకపోయినా ఎక్కువ కష్టపడి పనిచేయడానికి ఉదాహరణలు.

ఇక, "ప్రజలందరూ చైనా ప్రజా విమోచన సైన్యంనుండి నేర్చుకోవాలి" అనే విషయానికివస్తే మొత్తం సమాజాన్ని అంతటినీ సైనికసమాజంగామార్చవేయ తలపెట్టినట్లు కనిపిస్తున్నది. "తిరుగులేని మావో సే-టుంగ్ భావాల" ననుసరించి పరిశ్రమలలోను, ఇతర ఉత్పత్తి రంగాలలోను పనిచేసే వారందరూ సైనిక క్రమశిక్షణతో ప్రమాణాలను అమలు జరుపాలని చెప్పబడుతోంది. ఈ సందర్భంలో "జిన్హువా" అనే చైనా పత్రిక ఇలా వ్రాసింది: "పారిశ్రామిక సంస్థలు. అత్యంత చురుకైన, శ్రామిక వర్గతత్వంగల పెద్ద ఉత్పత్తి సైన్యాన్ని వంతంతో నిర్మించాలి."

ఈ పత్రికలోని అత్యంత ముఖ్యమైన లక్షణం ఏమంటే, శ్రామిక ప్రజల జీవన వ్యయ ప్రమాణాలను మెరుగుపరచడమనే కర్తవ్యం మరింత తీవ్రంగా త్రోసిపుచ్చబడుతోంది.

చాలామంది చైనా కార్మికులకు వచ్చే వేతనాలు ఎంతో తక్కువ. వారు తపుడుతోనూ నూనెలతోనూ చేసిన రొట్టెలను తిని జీవిస్తున్నారు. ప్రతి వారికి కలుమునగిన అప్పులు. కొన్ని సంవత్సరాల క్రితం సారిగాని బట్టలు కొనుక్కోలేని దారిద్ర్యంతో ప్రజలు నివశిస్తున్నారు. ఒకజత దుస్తులనే కొన్ని సంవత్సరాలు తొడుక్కుంటున్నారు. కమ్యూనులలో పుండెవారికి సంవత్సరానికి 10—12 యువ్వు లకంటె ఎక్కువ సగటు ముట్టదు. వారు రోజుకి 12-13 గంటలు పనిచేస్తున్నారు. చైనాలో గృహనిర్మాణ కార్యక్రమం అమలు జరగడంలేదనే చెప్పాలి. నివాసప్రాంతాలలో రద్దీ ఎక్కువ అవుతోంది.

బలవంతపు దారిద్ర్యం

చైనానాయకులు, శ్రామికప్రజలపై ఈ దారిద్ర్యాన్ని ఒక విధిగా రుద్దుతున్నారు. జీవితాన్ని మెరుగు పరచడానికిబదులే ప్రయత్నాలకు బదులుగా "మావోసే-టుంగ్ భావాలనుఅధ్యయనం" చేయాలనేది ప్రచారపెట్టబడుతోంది. అదే వారి సిద్ధాంతం. సాంకేతిక పద్ధతులు కాకుండా "మావో సే-టుంగ్ భావాలను" అమలు జరిపిన కార్మికులే ఎక్కువ వరకులను "క్రమంత క్రమాలకు మించిన" సరకులను తయారు చేయగల్గుతున్నారని చైనా పత్రికలు ప్రతిరోజూ వ్రాస్తున్నాయి. వారంతా "ఆదర్శకార్మికులు"అని కొనియాడబడుతున్నారు. "రెవిజనిజం"పట్ల, జీవితంలో లౌకిక విలువల పట్ల ద్వేషం ఎక్కువ చేయబడుతోంది.

చైనావారి ప్రచారంలో "ఆదర్శ కార్మికుడు" ఎటువంటివాడని చెప్పబడుతోందంటే, "వ్యక్తిగత సౌకర్యాలను తోసిరాచారు పతనమౌతాడు. కొన్ని పనులను విజయవంతంగా నెరవేర్చడం కష్టంకాదు, కాని విప్లవంకోసం జీవితకాలమంతా, కఠిన పరిస్థితులలో పని చేయడం కష్టం. అలాచేయడ మనేది ఇక విప్లవవాదియొక్క పట్టుదలను తెలియజేస్తుంది.

దీనినిబట్టి మనం అమలుపరచేది ఏమిటంటే చైనా ప్రజలు విప్లవాన్ని కొనసాగించి విజయం సాధించినదిగ తమ జీవిత పరిస్థితులను మెరుగు పరచుకోడానికిగాక, "విప్లవంతోపాం" "మావోసే-టుంగ్ భావాల"పరిధిలో తమ జీవితాంతంవరకూ కష్టాలను, దుఃఖాలను అనుభవించడానికే అనుకోవలసివస్తోంది. తమది గొప్పదేశమనీ, తమ పెత్తనమే సాగాలనీ అనే విషయాన్ని రుజువు చేయడానికి ప్రజలచేత ఇంకా ఎక్కువ కాయకష్టం చేయించాలనేదే చైనా నాయకుల "భావం"గా కనబడుతోంది.

చైనా నాయకులు గనుక, సోషలిస్టు కుటుంబంతో సర్వతోముఖ సహకార విధానాన్ని అనుసరించితే చైనాప్రజలు

వి. ఫెతోవ్

తమ దేశపు ఆర్థిక పునర్నిర్మాణంలోనం ఇదివరలో సోవియట్ ప్రజలు పడినన్ని కష్టాలను పడనవసరంలేదు. "పరిశ్రమలలో పనిచేసేవారు తాచింగ్ చమురు పనివారినుండి నేర్చుకోవాలి వ్యవసాయ రంగంలో పనిచేసే వారు తాచెఉత్పత్తిబృందంనుంచి నేర్చుకోవాలి దేశప్రజలంతా ప్రజా విమోచన సైన్యం నుండి నేర్చుకోవాలి" అనేనినాదం 1964 నుండి విరివిగా ప్రచారంచేయబడుతోంది. ఆగస్టు నెలలో జరిగిన చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘ 11వ ప్లీనరీ సమావేశం ఆ నినాదాలకు అధికార ముద్రవేసింది. "గత నాలుగు సంవత్సరాలలోనూ చైర్మన్ మావోసే-టుంగ్ చెప్పిన వివేకవంతమైన ప్రధాన సూత్రాలపైనే ఆ నినాదాలు ఆధారపడివున్నాయి" అని ప్రకటించింది. పాంఘిక ఉత్పత్తి విధానంవల్ల, ప్రజల జీవనవ్యయ ప్రమాణాలవల్ల చైనా నాయకుల అభిప్రాయాలు ఏమిటో ఆ నినాదాలు స్పష్టం చేస్తాయి.

చైనా పత్రికల వార్తలను బట్టి తాచింగ్ చమురు పనివారి బృందం, తాచె వ్యవసాయ ఉత్పత్తిబృందం, తమ జీవిత పరిస్థితులు మెరుగు అవకపోయినా ఎక్కువ కష్టపడి పనిచేయడానికి ఉదాహరణలు.

ఇక, "ప్రజలందరూ చైనా ప్రజా విమోచన సైన్యంనుండి నేర్చుకోవాలి" అనే విషయానికివస్తే మొత్తం సమాజాన్ని అంతటినీ సైనికసమాజంగామార్చవేయ తలపెట్టినట్లు కనిపిస్తున్నది. "తిరుగులేని మావో సే-టుంగ్ భావాల" ననుసరించి పరిశ్రమలలోను, ఇతర ఉత్పత్తి రంగాలలోను పనిచేసే వారందరూ సైనిక క్రమశిక్షణతో ప్రమాణాలను అమలు జరుపాలని చెప్పబడుతోంది. ఈ సందర్భంలో "జిన్హువా" అనే చైనా పత్రిక ఇలా వ్రాసింది: "పారిశ్రామిక సంస్థలు. అత్యంత చురుకైన, శ్రామిక వర్గతత్వంగల పెద్ద ఉత్పత్తి సైన్యాన్ని వంతంతో నిర్మించాలి."

ఈ పత్రికలోని అత్యంత ముఖ్యమైన లక్షణం ఏమంటే, శ్రామిక ప్రజల జీవన వ్యయ ప్రమాణాలను మెరుగుపరచడమనే కర్తవ్యం మరింత తీవ్రంగా త్రోసిపుచ్చబడుతోంది.

చాలామంది చైనా కార్మికులకు వచ్చే వేతనాలు ఎంతో తక్కువ. వారు తపుడుతోనూ నూనెలతోనూ చేసిన రొట్టెలను తిని జీవిస్తున్నారు. ప్రతి వారికి కలుమునగిన అప్పులు. కొన్ని సంవత్సరాల క్రితం సారిగాని బట్టలు కొనుక్కోలేని దారిద్ర్యంతో ప్రజలు నివశిస్తున్నారు. ఒకజత దుస్తులనే కొన్ని సంవత్సరాలు తొడుక్కుంటున్నారు. కమ్యూనులలో పుండెవారికి సంవత్సరానికి 10—12 యువ్వు లకంటె ఎక్కువ సగటు ముట్టదు. వారు రోజుకి 12-13 గంటలు పనిచేస్తున్నారు. చైనాలో గృహనిర్మాణ కార్యక్రమం అమలు జరగడంలేదనే చెప్పాలి. నివాసప్రాంతాలలో రద్దీ ఎక్కువ అవుతోంది.

బలవంతపు దారిద్ర్యం

చైనానాయకులు, శ్రామికప్రజలపై ఈ దారిద్ర్యాన్ని ఒక విధిగా రుద్దుతున్నారు. జీవితాన్ని మెరుగు పరచడానికిబదులే ప్రయత్నాలకు బదులుగా "మావోసే-టుంగ్ భావాలనుఅధ్యయనం" చేయాలనేది ప్రచారపెట్టబడుతోంది. అదే వారి సిద్ధాంతం. సాంకేతిక పద్ధతులు కాకుండా "మావో సే-టుంగ్ భావాలను" అమలు జరిపిన కార్మికులే ఎక్కువ వరకులను "క్రమంత క్రమాలకు మించిన" సరకులను తయారు చేయగల్గుతున్నారని చైనా పత్రికలు ప్రతిరోజూ వ్రాస్తున్నాయి. వారంతా "ఆదర్శకార్మికులు"అని కొనియాడబడుతున్నారు. "రెవిజనిజం"పట్ల, జీవితంలో లౌకిక విలువల పట్ల ద్వేషం ఎక్కువ చేయబడుతోంది.

చైనావారి ప్రచారంలో "ఆదర్శ కార్మికుడు" ఎటువంటివాడని చెప్పబడుతోందంటే, "వ్యక్తిగత సౌకర్యాలను తోసిరాచారు పతనమౌతాడు. కొన్ని పనులను విజయవంతంగా నెరవేర్చడం కష్టంకాదు, కాని విప్లవంకోసం జీవితకాలమంతా, కఠిన పరిస్థితులలో పని చేయడం కష్టం. అలాచేయడ మనేది ఇక విప్లవవాదియొక్క పట్టుదలను తెలియజేస్తుంది.

దీనినిబట్టి మనం అమలుపరచేది ఏమిటంటే చైనా ప్రజలు విప్లవాన్ని కొనసాగించి విజయం సాధించినదిగ తమ జీవిత పరిస్థితులను మెరుగు పరచుకోడానికిగాక, "విప్లవంతోపాం" "మావోసే-టుంగ్ భావాల"పరిధిలో తమ జీవితాంతంవరకూ కష్టాలను, దుఃఖాలను అనుభవించడానికే అనుకోవలసివస్తోంది. తమది గొప్పదేశమనీ, తమ పెత్తనమే సాగాలనీ అనే విషయాన్ని రుజువు చేయడానికి ప్రజలచేత ఇంకా ఎక్కువ కాయకష్టం చేయించాలనేదే చైనా నాయకుల "భావం"గా కనబడుతోంది.

చైనా నాయకులు గనుక, సోషలిస్టు కుటుంబంతో సర్వతోముఖ సహకార విధానాన్ని అనుసరించితే చైనాప్రజలు తమ దేశపు ఆర్థిక పునర్నిర్మాణంలోనం ఇదివరలో సోవియట్ ప్రజలు పడినన్ని కష్టాలను పడనవసరంలేదు. సోషలిస్టు ఉద్యమంలో పీఠికలు తీసుకువచ్చే విధానాన్ని చైనా నాయకులు అనుసరించుతున్న మూలంగానే చైనాప్రజల జీవన వ్యయ ప్రమాణాలు పెరగడంలేదనేది స్పష్టంగా కనిపిస్తోంది.

కొత్త ఆదేశాలు

దేశపు ఆర్థిక, పాంఘిక జీవితాన్ని పునర్నిర్మించడంపట్ల మావో సే-టుంగ్ ఆయనను బలపరచేవారి పద్ధతంతా దేశాన్ని పూర్తిగా సైనికీకరణ మొనర్చడంపైనే ఆధారపడివుంది. "విద్యార్థులకు సైనికశిక్షణ. రైతులకు సైనికశిక్షణ, కార్మికులకు సైనికశిక్షణ ప్రజానీకానికి సైనికశిక్షణ"అన్నవడ మనేదే వారి పరమాశయంగా కాంచబడుతోంది.

అందుకు పథకాలు తయారుచేయబడి అమలుజరుపబడుతున్నాయి. 1958లో అమలుజరుపబడిన "పెద్దగంతు" కార్యక్రమాన్ని "మరింత ముందుకు నీనుకు పోవడానికే" ఈ కార్యక్రమం రూపొందించబడింది. (ఈ "పెద్దగంతు" కార్యక్రమం చైనాప్రజలనుచాలాకష్టాలపాలు చేసింది) అయితే ఇప్పుడు వచ్చిన మార్పు ఏమిటంటే యీ కార్యక్రమమంతా సైనికాయకత్వంక్రింద అమలు జరుపబడుతుంది.

అయితే పాంఘిక ఉత్పత్తిలో వివిధ శాఖల లక్ష్యాలు ఏమిటి? క్రమశక్తి ఎలా ఉపయోగపడుతుంది? దానివల్ల ప్రతిఫలం ఏమిటి?

గ్రామీణ ప్రాంతాలలో పర్చాటు చేయబడిన కమ్యూనులకోసం ప్రభుత్వ ఖర్చు ఏమీలేకుండా, అవి స్వయం పోషకంగా వుండాలి. అని ప్రభుత్వానికి ధాన్యాన్ని వండించి ఇవ్వడమేగాక, చిన్న చిన్న గనులను, ప్రొసెసింగ్ పరిశ్రమలను, చేతిపరిశ్రమలను, కూడ నిర్వహించాలి దుకాణాలను స్థానిక ఆర్థిక సంస్థలనుకూడా నిర్వహించాలి. గ్రామీణ ప్రాంతాలలోవున్న ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలూ, ఇతర ఉత్పత్తి సంస్థలూ ఆ కమ్యూనుల పద్ధతినే అనుసరించాలి.

స్వయం పోషకత్వం

"స్వయం పోషకత్వం" అనే భావం, మన చేతిలోవున్న వనరులపైనే ఆధారపడి జీవించాలనే భావం. ఒక విధంగా చేతనాలను కొంతవరకు తగ్గించడం కొనమే ఉద్దేశించబడ్డాయి. ఈ పద్ధతి ఫ్యాక్టరీలకు, మిలులకుకూడా విస్తృతపరచబడుతోంది. చైనాలో నేడు ప్రచురిత మౌతున్న దానిని బట్టి కార్మికులకూ కర్షకులకూ తేడాలేదనిపిస్తుంది అనే సూత్రాన్ని ప్రతేక పెట్టడంపైనే ఎక్కువ కేంద్రీకరియ తున్నట్టు కనబడుతుంది. వారి ఉద్దేశం ఏమంటే పారిశ్రామిక సంస్థలలో కొన్ని రుసుములలో కాని 3 నుంచి 7 సంవత్సరాల కంట్రాక్టు పద్ధతిపైగాని. పని చేయడానికి రైతులను రిక్రూటు చేయడం. అలా పని చేసే కాలంలో ఆ రైతులు తమ కుటుంబాలను గ్రామిక క్షేత్రాలకు తీసుకురాకూడదు. వారిని గ్రామాలలోనే విడిచివచ్చి ఒంటరిగా పరిశ్రమలలో పని చేయాలి. పని చేసే కాలంలో వారికివ్వబడే వేతనాలలో కొంత భాగం వారివారి కమ్యూనులపాంఘిక సంక్షేమ నిధుల క్రింద తీసుకోబడుతుంది. ఈ పద్ధతి క్రింద కొన్ని సందర్భాలలో కొందరి చేతికి వేతనం పడదు రాదు.

అన్ని పారిశ్రామిక సంస్థలలోనూ సైనిక భావం ప్రవేశపెట్టడం. సైనిక క్రమశిక్షణను అమలుజరుపడంమూలంగా కర్మాగారాలలోని కార్మికులు కేవలం సైన్యానికిలొంగినట్లుండడమే జరుగుతుంది. మావోసే-టుంగ్ "రాత్రి ఆదేశాలను" వివరిస్తూ "కుంగ్ జెన్ భావో" పత్రిక దొంగతనానికి పాల్పడి తెలుకుండా చైనాలోని ఆపిసులలోను ఫ్యాక్టరీలలోనూ పనిచేసే వారంతా సైనిక దుస్తులు లేని "విముక్తి సైన్యం"గా తయారవాలి అని రాసింది. అంటే ఎక్కువ పెట్టుబడి లేకుండా ఉత్పత్తి పెంచబడాలన్నమాట

ఇదంతా కూడా "నిజానికైన సాంస్కృతిక విప్లవం"అని మావోవాదులు రెవిజనిజానికి మరణశిక్ష విధించడం" అని అంటే సోవియట్ యూనియన్ అనుసరించిన పద్ధతిని తుదముట్టించడమని ప్రచారంజరుగుతున్నది.

ఈ పారిశ్రామిక శిక్షణాలను వెలకొల్పాలనే మావోసే-టుంగ్ ఆదేశాలు "కమ్యూనిజానికి బంగారు పతకాలు" అని అభివర్ణించబడుతున్నాయి. దీని ద్వారా సమస్యలాలా తేలికగా పరిష్కరింపబడుతోందని చైనా నాయకులనుకుంటున్నారు. శిక్షణలనినదంతా. కార్మికునిమధ్య, రైతుమధ్య వున్న వ్యత్యాసాన్ని, పట్టణానికి పల్లెకూ మధ్యనున్న వ్యత్యాసాన్ని శారీరక శ్రమకూ, మానసిక శ్రమకూ మధ్యవున్న వ్యత్యాసాన్ని తొలగించడమేనని, సమాజాన్ని జీవన వ్యయప్రమాణాన్ని ఒక బాటు పద్ధతిలో పెట్టడం ద్వారానే అది నెరవేరుతుందని వారనుకుంటున్నారు.

ఈ పద్ధతి ఆచరణకూ, మార్క్సిజం-లెనినిజం సిద్ధాంతానికీ ఏమాత్రం సంబంధం లేదని. సోషలిస్టు దేశాలలో సోషలిజాన్ని నిర్మించడంలో గడించిన అనుభవానికి దీనికి సంబంధంలేదనీ, శ్రామిక ప్రజల ఆశలకూ దీనికీ ఏమీ సంబంధం లేదనీ చేరేరుజువు చేయవలసిన అవసరం లేదు.

కడప జిల్లాలో ఎన్.జి.వో నాయకుల పర్యటన

కడప డిసెంబర్ 27

కడపజిల్లా ఎన్ జి. వోలసంయుక్త కార్యాచరణ సమితిసభ్యులు శ్రీ ఎన్. వి. రాఘవులు, పి. పార్థసారథి, సి. ఓబయ్య, కటివల రాజంపేట రాయచోటి బద్వేలు సిద్దవటం తాలూకాలలో పర్యటించి పెట్టిన వెలవరకు ఉద్యోగుల ప్రతినిధులతో సంప్రదించారు.

ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు ఉద్యమాన్ని విజయవంతం చేయాలనని పిలుపునిచ్చినట్లు తెలుస్తున్నది

ఉద్యోగుల సమావేశాలలో ప్రసంగించిన ఎన్. జి. వో నాయకులు ప్రభుత్వం సిద్ధంగాలేదనాయమైన కొత్త డిమాండ్ల రచనలను ఉదహరిస్తూ శ్రీ పాకర్ వివరించారు.

అమెరికా, రష్యాలలోగా అస్తికి సంబంధించిన అంశాలను అంతకుముందు గోష్ఠిని ప్రారంభిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు వివరించారు.

అస్తి విషయంలో అమెరికా బ్రిటన్‌ల విధానాన్నే మన రాజ్యాంగ నిర్మాతలు ఆమోదించారు తప్ప రష్యా విధానాన్ని కాదనే విషయం మన రాజ్యాంగంలోని 19వ ఆర్టికల్ నూ, 31వ ఆర్టికల్ నూ పరిశీలిస్తే స్పష్టమవుతుందని ఆయన చెప్పారు. అస్తికి సంబంధించి వ్యక్తిగత హక్కులను వారు గుర్తించలేదనట్టు కనిపిస్తుంది. అయితే సమాజశ్రేయస్సును కూడా దృష్టిలోపెట్టుకున్నారు. సామాజిక వ్యవస్థను సమూలంగా ఒకేసారి మార్చేబదులు నర్మగాట్లద్వారా క్రమంగా మారుస్తూ ఆర్థిక సమానత సాధించవచ్చని రాజ్యాంగ నిర్మాతలు భావించిఉంటారని శ్రీ సుబ్బారావు తమ అభిప్రాయం ప్రకటించారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం సభ్యులకు స్వాగతం చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధికి భంగంలేని రీతిలోనే ఆర్థిక సమానతా సాధన

సంపద కేంద్రీకరణను నిరోధించడంపై కేంద్రమంత్రి పాకర్ సూచన

ఉదకమండలం, డిసెంబరు 27 (పి.టి.ఐ. యు.ఎన్.ఐ)

పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమాలకు భంగం వాటిల్లని రీతిలోనే సంపద కేంద్రీకరణ నిరోధకచర్యలు చైనాకు వలసి ఉంటుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ జి.యస్. పాకర్ అన్నారు.

"స్వతంత్ర భారతావనిలో ఆస్తికి సంబంధించిన వివరాలు"అనే అంశంపై భారతీయన్యాయశాస్త్రపరిశోధనాసంస్థ అధ్యక్షత జరుగుతున్న గోష్ఠికి నిర్వహణ అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా అన్నారు ఆ గోష్ఠి ఐదురోజులపాటు జరుగుతుంది.

కొద్దిమంది చేతులలో సంపద కేంద్రీకృతం కాకుండా నిరోధించడానికి సంపద సమంగా పంపిణీ అయేటట్టు చూడడానికి శాసనబద్ధంగా సైతం చర్యలను పారిశ్రామికాభివృద్ధికి అవరోధంకాని రీతిలో దూహించాలని ఆయన అన్నారు.

సాంఘిక న్యాయము, ఆర్థిక స్వాతంత్ర్యమూ ప్రతిష్ఠాత్మకమైన రాజకీయ స్వాతంత్ర్యంవల్ల ప్రయోజనమేమీ లేదు. అలాగే సాధనా పద్ధతులు ప్రభుత్వానికి అప్పగించారని శ్రీపాకర్ చెప్పారు.

ఆస్తి అనేది సాంఘిక వ్యవస్థకు సంబంధించినది. అందువల్ల దానికి ఒక శాసనం చేయవలసి వచ్చింది. పశ్చిమ రాజ్యాల ఆర్థికవ్యవస్థకు లోనగల కుటుంబ ఆస్తి మూలాధారంగాఉండేది. పారిశ్రామిక విప్లవానంతరం అది మారింది దానివల్ల ఆస్తికల వ్యక్తికి సమాజంలో పలుకుబడి ఒకప్పటికన్న హెచ్చింది. మరో వైపున సమాజంపట్ల ఆ వ్యక్తి నిర్వర్తించవలసిన బాధ్యత తగ్గింది. తత్ఫలితంగా పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా వ్యక్తిగత ఆస్తికి సంబంధించిన వ్యవహారాలను చక్కదిద్దుకొనడమనే సమస్యతర్పడినదని ప్రముఖ బ్రిటిష్ చరిత్రకారుడు డాక్టర్ టాయన్‌బీ రచనలను ఉదహరిస్తూ శ్రీ పాకర్ వివరించారు.

అమెరికా, రష్యాలలోగా అస్తికి సంబంధించిన అంశాలను అంతకుముందు గోష్ఠిని ప్రారంభిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు వివరించారు.

అస్తి విషయంలో అమెరికా బ్రిటన్‌ల విధానాన్నే మన రాజ్యాంగ నిర్మాతలు ఆమోదించారు తప్ప రష్యా విధానాన్ని కాదనే విషయం మన రాజ్యాంగంలోని 19వ ఆర్టికల్ నూ, 31వ ఆర్టిక

మానవజాతి రక్షణకై యుద్ధ విరమణ

వియత్నామ్‌పై అమెరికాకు టామన్‌బీ సూచన

న్యూయార్క్, డిసెంబర్ 27 రాయిటర్

సర్వ నాశనానికి దారితీసే అణ్వస్త్ర యుద్ధంనుండి మానవ జాతిని రక్షించే నిమిత్తం వియత్నామ్‌లో పోరాటానికి స్వస్తి చెప్పాలని రిపబ్లికన్ ప్రముఖ చరిత్రకారుడు అమెరికా ప్రముఖ చరిత్రకారుడు ప్రొఫెసర్ ఆర్నాల్డ్ టామన్‌బీ సూచించారు.

ఉత్తర వియత్నామ్‌పై విమానదాడులకు స్వస్తి చెప్పాలని ప్రస్తుతం వియత్నాంగ్ ఆధీనంలో ఉన్న ప్రాంతాలను తిరిగి స్వాధీన పరచుకోవలసి యత్నాలను విరమించాలని "ఫాక్ట్" పత్రికలో ప్రచురిస్తూ ఆయన సూచించారు.

వియత్నామ్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నంత కాలం అణ్వస్త్ర ప్రయోగాలతో కూడిన ప్రపంచ యుద్ధం సంభవించే ప్రమాదం తీవ్రమవుతూనే ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

అరబ్ రక్షణమండలి నిర్ణయాలకు జోర్డాన్ నిరాకరణ

కైరో, డిసెంబర్ 26 (ఎ. ఎప్. పి)

ఇజ్రేల్‌కు వ్యతిరేకంగా సమిష్టిరక్షణ ఏర్పాట్లలో భాగంగా తమ భూభాగంపై ఇరాక్ సౌదీ అరేబియా సైన్యాలు ఉండటానికి ఆంగీకరించాలని అరబ్ రక్షణ మండలి కైరోలో తీసుకొన్న నిర్ణయాన్ని జోర్డాన్ నిరాకరించినట్లుగా అరబ్‌లీగ్ సభ్య దేశాలకు తెలియజేసింది.

ఈ సమస్యను పరిశీలించి, జోర్డాన్ పై ఖరీదువల్ ఏర్పడే పరిస్థితి దృష్ట్యా తగు తర్వలకు సిద్ధం కావలసిందిగా అరబ్ లీగ్ కార్యాలయం సభ్యదేశాలను కోరినట్లు మధ్యప్రాచ్య వార్తాసంస్థ తెలుపుతున్నది.

వచ్చే నెలలో కైరోలో సమావేశమైనప్పుడు అరబ్ రక్షణ మండలి జోర్డాన్ పై ఖరీదుపై చర్చ జరుపుతుంది.

ఎస్.ఎస్.పి. బోర్డు సమావేశం వాయిదాపై జోషి విజ్ఞప్తి

పూణా డిసెంబర్ 27 యు.ఎన్.ఐ.

ఈనెల 28 29వ తేదీలలో లక్నోలో జరపదలచిన బోర్డు పార్లమెంటరీ బోర్డు సమావేశాన్ని జనవరి మొదటివారంలో అనుకూలమైన మరొక తేదీకి వాయిదా వేయాలని కోరుతూ, సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి టెలిగ్రాం పంపారు.

పార్లమెంటరీబోర్డు సమావేశంలో ఇతర విషయాలతోపాటు, బీహార్ లో ఎస్.ఎస్.పి. అభ్యర్థుల జాబితాపై తుది నిర్ణయం చేస్తారు. అత్యంత ప్రధానమైన ఈ సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని శ్రీ ఎస్.ఎం. జోషికి కొందరు రాష్ట్రపార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

బుధవారంనాటికి తాను లక్నో రావడానికి సాధ్యపడనందువల్ల బోర్డు సమావేశాన్ని ఒకవారం వాయిదా వేయాలని శ్రీ జోషి, బోర్డు అధ్యక్షుడైన శ్రీ మధులిమాయేకి వ్రాశారు.

డోగ్రీ భాషలోకి రాజాజీ గ్రంథాల అనువాదం

జమ్ము, డిసెంబర్ 26

శ్రీ సి రాజగోపాలాచారి వ్రాసిన "మహాభారతం, రామాయణం" ఇంగ్లీషు గ్రంథాలను డోగ్రీపండితులు శ్యామ్‌లాల్ శర్మ రామ్‌నాథ్ శాస్త్రి డోగ్రీభాషలోకి అనువదిస్తున్నారు. వీటిని జమ్మూకాశ్మీర్ కళాసాంస్కృతిక, భాషా అకాడెమీ అచ్చు వేస్తున్నది.

లీషావ్‌చీ తప్పిదాలు ఒప్పుకొన్నట్లు రెడ్‌గార్డ్స్ ప్రకటన

టోక్యో, డిసెంబర్ 26 (రాయిటర్)

తాను తప్పుమార్గాన్ని అనుసరించానని, సాంస్కృతిక విప్లవం ప్రారంభమైనప్పుడు తాను అవాస్తవ వైఖరిని ప్రదర్శించానని చైనా అధ్యక్షుడు లీషావ్‌చీ తన దోషాన్ని ఒప్పుకొన్నట్లు రెడ్‌గార్డ్స్ ప్రకటించారని ఇక్కడికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

ప్రజలను సమీకరించనందుకు ఆయన ఆత్మవిమర్శ చేసుకొన్నారనీ, తన తప్పిదాలకు బాధ్యతవహించగలవని ఆయన ప్రకటించారనీ రెడ్‌గార్డ్స్ పత్రిక వెల్లడించింది.

మావోకు, ఆయన వారసుడుగా అందరు పరిగణిస్తున్న రక్షణ మంత్రి లిన్‌పియావోకు తగు విశ్వాసపాత్రుడుగా ఉండగలనని ఆయన ప్రతిజ్ఞ చేసినట్లు "చింగ్ కాంగ్ పాన్" పత్రిక ప్రకటించిందని జపాన్ వార్తాసంస్థ "కోడో" తెలిపింది.

ఈ పత్రిక ప్రకటనను పెకింగ్ నగరంలోని "స్వర్గశాంతి" కూడలిలో గోడలపై అంటించారు.

అమెరికా సైనిక స్థావరంపై గెరిల్లాల దాడి

సైగాన్, డిసెంబర్ 27 ఎ.పి (రాయిటర్)

అక్కడకు సుమారు 300 మైళ్ళ దూరాన బాంగ్ సాన్ ప్రాంతంలో కల అమెరికా సైనిక స్థావరంపై గెరిల్లా దళం నేడు దాడి జరిపింది.

ఆ సందర్భంలో ఇరు పక్షాల బలాల మధ్య భీకరపోరాటం జరిగింది. అమెరికా సైనిక స్థావరంలోకి గెరిల్లాలుచొచ్చుకువచ్చారు. వార్తాప్రసార సౌకర్యం దెబ్బతినడంవల్ల దాడికి గురియైన దళానికి ఇతర స్థావరాలకు మధ్య కొంతసేపు ఎట్టి సంబంధాలు లేకుండాపోయినట్లు.

దాడి జరుగుతున్నప్పుడు అమెరికా సైనికులకు తోడుగా అదనపు బలాలు వచ్చాయి. హెలికాప్టర్లు కూడా పోరాటంలో పాల్గొన్నారు.

అమెరికాబలం పెరగడంతో గెరిల్లాలు అక్కడినుండి వెనుకకు వెళ్ళిపోయారు.

సిక్కిమ్ సరిహద్దులో చైనీయుల భారత వ్యతిరేక ప్రచారం

గాంగ్‌టక్, డిసెంబర్ 27 (యు.ఎన్.ఐ)

లౌడ్‌స్పీకర్ల సహాయంతో సాధులా కనుమనుండి చైనీయులు భారత వ్యతిరేక ప్రచారం జరుపుతున్నట్లు ఇక్కడకు చేసిన వార్తలద్వారా తెలుస్తున్నది.

సిక్కిమ్‌లో భారత వ్యతిరేక ప్రచారం జరపడానికి చైనీయులు లౌడ్ స్పీకర్లను ఉపయోగిస్తూన్నట్లు సాధులాల్ కనుమ సందర్శించిన విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ తెలిపారు.

సాధులాల్ కనుమకు మరో 25 గజాల దూరంలో సుమారు డజను లౌడ్‌స్పీకర్లను చైనీయులు అమర్చుకున్నారు. మావోసేటుంగ్ చిత్రాన్ని కూడా చైనా సైనికులు ఒక బంకర్‌పై అమర్చుకున్నారు.

ఆకాశవాణి — గురువారం 29-12-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం, మంగళ ధ్వని. కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 వాద్యగోష్ఠి నిలయ విద్వాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ వలె 7-30 సంస్కృత పాఠము 7-45 సుగం సంగీత్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడవలె 9-00 వాతావరణమూచన ప్రసార సమాప్తి.

మ॥ 11.45 ప్రాథమిక పాఠశాలలు (విజయవాడ నుండి రిలే) 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్ర పథికే 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. 2-10 ఉర్దూలో వార్తలు 2-20 డి.ఆర్. పార్వతీకర్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడ వలె 5-50 బాల విహార్ విజయవాడవలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ కడప జిల్లా మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్యప్రకటనలు, విరామసంగీతం: 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (విజయవాడ నుండి రిలే) 7-30 చతురంగ (విజయవాడనుండిరిలే) 7-45 రాగం. తానం. పల్లవి (విజయవాడనుండి రిలే) 8-40 లలిత సంగీతం: 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన అనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు శనివారములు మాత్రము

సా॥ 5-30 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-30 నుండి రా॥ 10-40 వరకు

89.42 మీ (3355 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

11-45 హైదరాబాద్ ఎ వలె 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 1-00 కె. అంజనేయులు: వీణ. 1-30 హైదరాబాద్ వలె 2-10 కె. అంజనేయులు: వీణ. 2-20 హైదరాబాదు ఎ వలె 2-30 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

5-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-20 నిరామ సంగీతం (ఢిల్లీ నుండి రిలే) 9-30 హైదరాబాద్ ఎ వలె 10-40 వాతావరణ సూచన, అనగణమన. ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం. సుప్రభాతం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి (హైదరాబాద్ నుండి రిలే) 6-50 బజారుధరలు 6-55 విరామ సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 వింజమూరిలక్ష్మి 7-30 సంస్కృత పాఠము (హైదరాబాద్ నుండి రిలే) 7-45 జవహర్ వాణి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 అల్లూరి వీరభద్రయ్య వాద్యస్వరం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ప్రాథమిక పాఠశాల 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే) 1-00 వింజమూరి లక్ష్మి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 గ్రామలక్ష్మి. బాలవిహార్ 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 6-30 పంట సీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-45 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం. 8-00 సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామ సంగీతం 9-30 సంగీతోత్సవము (మద్రాసు నుండి రిలే) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 అనగణమన. ప్రసారసమాప్తి.

రాజస్థాన్ మంత్రుల రాజీనామాలఆమోదం

జైపూర్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

రాజస్థాన్ రెవెన్యూ మంత్రి శ్రీ కుంభరామ్ అర్య, పరిశ్రమల మంత్రి మహారాజా హనుమంత్సింగ్ ఉప మంత్రులు శ్రీయుతులు భీమ్‌సింగ్, దౌలత్‌రామ్ శరణ్, శ్రీమతి కమల జెనిహా సమర్పించిన రాజీనామాలను గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్ నేడు ఆమోదించారు.

ఆ రాజీనామాలను ఆమోదించడంతో రాజస్థాన్ మంత్రులశాఖలలో కొన్ని మార్పులు చేయవలసి వస్తుంది.

వారి రాజీనామాలను ఆమోదించవలసినదిగా గవర్నర్‌కు ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా సూచించినట్టు తెలుస్తున్నది.

ఆ మంత్రుల రాజీనామాల గురించి ఢిల్లీలో ప్రధానితోటి, కాంగ్రెస్ అధ్యక్షుని తోటి చర్చలు జరిపిన అనంతరం శ్రీ సుఖాడియా ఇక్కడకు వచ్చారు. ఢిల్లీ చర్చల గురించి పి సి సి అధ్యక్షునికి మంత్రి వర్గంలోని సభ్యులకు ఆయన వివరించారు.

రాజీనామా చేసినవారి స్థానేమంత్రి వర్గంలోకి కొత్త వారిని తీసుకునే విషయాన్ని నిర్ణయించడానికి కొంత వ్యవధి అవసరమని ఆయన చెప్పినట్టు తెలుస్తున్నది.

అయితే కొత్తగా మంత్రులను చేర్చుకోబోమని రాజకీయాల ఆమోదించిన అనంతరం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీ సుఖాడియా తెలిపారు.

ముఖ్యమంత్రితో విభేదాలు వచ్చిన కారణంగా ఈనెల 20 వ తేదీన శ్రీయుతులు కుంభరామ్ అర్య, హరిశ్చంద్ర ఉభయులూ తమ పదవులకు రాజీనామా చేశారు. వారుకాక ఇద్దరు ఉపమంత్రులుకూడా అనాడే ముఖ్యమంత్రికి తమరాజీనామాలు అందజేశారు.

రానున్న ఎన్నికలలో అసెంబ్లీకి పోటీ చేయడానికి తమకు టిక్కెట్టు ఇవ్వకపోవడం వల్ల నిరసనగా ఈ నెల 15వ తేదీన ఉప మంత్రి శ్రీ భీమ్‌సింగ్ తమ పదవికి రాజీనామా చేశారు.

రాజీనామాచేసిన మంత్రుల శాఖలుముఖ్యమంత్రిస్వీకారం

రాజస్థాన్ ప్రభుత్వంనుండి రాజీనామాచేసిన మంత్రులు శ్రీ కుంభరామ్ అర్య నిర్వహణ క్రింద ఉన్న రెవిన్యూ శాఖను, శ్రీ హరిశ్చంద్ర నిర్వహణ క్రింద ఉన్న పరిశ్రమలు, సివిల్ సప్లయిస్ శాఖలను ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా స్వీకరించారు.

వారాంతం నుండి రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

జయపూర్ డిసెంబర్, 27 యు.ఎన్.ఐ

రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ వచ్చే వారంలో ప్రారంభోత్సవం చేస్తారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా విలేకరులతో మాట్లాడుతూ, తేదీ తరువాత నిర్ణయిస్తామని, బహుశా డిసెంబర్ 31వ తేదీ శాస్త్రీయంగా నిర్ణయించామని చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షులు శ్రీ మొరార్జీ దేశాయ్ కూడా జనవరి మొదటివారంలో రాజస్థాన్‌లో పర్యటిస్తారని ఆయన చెప్పారు.

కొత్త జెట్ ఇంజను నిర్మాణం

బెంగుళూరు, డిసెంబర్ 27 (యు. ఎన్. ఐ)

హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ బెంగుళూరు విభాగంవారు రూపొందించిన కొత్త హెచ్. జె. ఇ-2500 రకం జెట్ ఇంజనుకు రక్షణ ఉత్పత్తుల మంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ ప్రారంభోత్సవం చేస్తారు.

దక్షిణ కొరియాతో కాంబోడియా తెగతెంపులు

ఫ్నామ్‌పెన్, డిసెంబర్ 27 (ఎ.పి)

దక్షిణ కొరియాతో తమ దేశం దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకున్నట్టు కాంబోడియా రేడియో నేడు ప్రకటించింది.

ఆశ్చర్యకర కారణమేమిటో రేడియో వివరించలేదు.

లక్నో బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

యు పి. ప్రభుత్వోద్యోగుల పట్ల సానుభూతి

లక్నో, డిసెంబర్ 27 యుఎన్ఐ

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెల పట్ల సానుభూతిగా లక్నోలోని బ్యాంక్ ఉద్యోగులంతా నేడు రెండురోజులపాటు పని చేయకుండా సమ్మెచేశారు.

ఉత్తరప్రదేశ్ బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య పిలుపును పురస్కరించుకొని నేడీ సమ్మెచేశారు.

సమ్మెచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు ఆర్థికసహాయం చేయడానికి బ్యాంకు ఉద్యోగులు నిధినికూడా ఏర్పాటుచేశారు.

ఇండియన్ నేషనల్ థియేటర్ నూతన కార్యవర్గం

హైదరాబాద్, డిసెంబరు 27

ఇండియన్ నేషనల్ థియేటర్ రాష్ట్రశాఖ సర్వసభ్య సమావేశం గత శనివారంనాడు శ్రీ కందా భీమశంకరం అధ్యక్షతను ఇక్కడ జరిగింది. కార్యదర్శి శ్రీ కె. కామేశ్వరరావు, 1965-66 సంవత్సర నివేదికను, ఆదాయవ్యయ పట్టికను సమర్పించారు.

కార్యవర్గ సభ్యుల సంఖ్యను 23 నుండి 11కు తగ్గిస్తూ ప్రవేశపెట్టిన అధికార తీర్మానం మరికొన్ని సవరణలతో ఏకగ్రీవంగా ఆమోదించబడినది.

నూతన సంవత్సరానికి అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీయుతులు కందా భీమశంకరం, కవివరులు కామేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. తరువాత అధ్యక్ష కార్యదర్శులు సర్వసభ్యసభ తమకు ఇచ్చిన అధికారాన్ని పురస్కరించుకొని కొత్తకార్యవర్గానికి దిగువ పేర్కొన్న వ్యక్తులను నామినేట్ చేశారు: ఉపాధ్యక్షులు: డాక్టర్ అయ్యగారి వీరభద్రరావు, సహాయకార్యదర్శి: శ్రీ కె. బదరీనాథ్, కోశాధికారి: శ్రీ అక్కిరాజు జనార్దనరావు, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు కె. రామగోపాలరావు, పోతుకూచి సాంబశివరావు, వి. ఎస్. ఆర్ శాస్త్రి, టి. వి నరసింహామూర్తి, బి. ఎస్. శర్మ, రోహిణీ కుమార్.

కార్మిక సంఘాల సమోదు

హైదరాబాద్, డిసెంబరు 27

భారత కార్మిక సంఘాల చట్టం క్రింద యీ దిగువ కార్మిక సంఘాలు సమోదైనవి.

శ్రీ ఎం. గోవిందాచారి అధ్యక్షులుగా, శ్రీ కె. రామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా, గుంటూరు జిల్లాలోని కాడేపల్లిలో సి డబ్ల్యు. డి. వర్కుషాపు సిబ్బంది సంఘం.

శ్రీ సజ్జా వీరరాఘవయ్య అధ్యక్షులుగా, శ్రీ యలవర్తి వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా తెనాలి కాలూరా వేమూరిలోని బియ్యం పిండిమర కార్మికులసంఘం.

శ్రీ శ్రీధర సాంబశివరావు అధ్యక్షులుగా, శ్రీ దొప్పలపూడి సాంబశివరావు ప్రధాన కార్యదర్శిగా తెనాలి పట్టణ కార్ డ్రైవర్ల సంఘం.

శ్రీ వారాయణదాసు గౌడ అధ్యక్షులుగా, శ్రీ ఎం. ఎల్. ఆచార్య ప్రధాన కార్యదర్శిగా హైదరాబాదులోని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సర్వీసెస్ అసోసియేషన్.

అమెరికాకు ఉక్కు అమ్మకంవార్తపై పెకింగ్ ఖండన

హాంగ్ కాంగ్ డిసెంబర్ 27 రాయిటర్

దక్షిణవియత్నామ్‌లో బాడ్ కాన్పికి అనేక వేలటన్నుల ఉక్కును త్వరలో అమెరికాకు పంపుతున్నారనే వార్తలు "కేవలం వదంతులు మాత్రమే" అని చైనా ఖండించినది.

ఈ నిరాధారమైన ఆరోపణను ఖండిస్తూ ఒకప్రకటనజారీ చేయడానికి సదరు వార్తాసంస్థకు అధికారం లేదన్నారని పెకింగ్ రేడియో ప్రసారం చేసింది.

పోలియట్ "రివిజనిస్టులు" పశ్చిమ రాష్ట్రాల పత్రికా ప్రతినిధులతో కుమ్మక్కయి అబద్ధాలను ప్రచారంచేసారని పెకింగ్ రేడియో ప్రచారంచేసింది. చైనా-సోవియట్ వివాదాలు మరింతతీవ్రమైనట్లు కూడా పెకింగ్ రేడియో ప్రకటించింది.

జపాన్ దిగువ సభ రద్దు

తిరిగి జనరల్ ఎన్నికలకు ఏర్పాటు

టోక్యో, డిసెంబర్ 27 (ఎ. పి)

జపాన్ ప్రభుత్వం అవినీతికి నిలయమైనదనే ప్రతిపక్షాల విప్రవిమర్శను పురస్కరించుకొని ప్రధాని సాటో పార్లమెంటు దిగువ సభను రద్దుచేసారు.

తిరిగి జనరల్ ఎన్నికలు నిర్వహించనున్నట్టు ప్రకటించారు.

ప్రతిపక్ష సభ్యులు, పత్రికలు తీవ్రంగా విమర్శించిన దృష్ట్యా ఈనెల 8వ తేదీన ప్రధాని సాటో తమ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించారు. ప్రతిపక్షాల నుండి ఇంకా విమర్శలు తీవ్రంగానే రావడంవల్ల ప్రధానిఇప్పుడు ఆ చర్య గైకొన్నారు.

లాల్‌బహదూర్‌శాస్త్రికి తాష్కెంట్‌లో శాశ్వత స్మారక చిహ్నం

న్యూఢిల్లీ డిసెంబర్ 27 యు. ఎన్. ఐ.

తాష్కెంట్‌లో స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం నెలకొల్పడానికై పదిహేను సమూనాలను ఎంపిక చేసారు

తాష్కెంట్‌లో స్వర్గీయ శాస్త్రికి శాశ్వత చిహ్నం ఏర్పాటుకై ఉజ్బెక్ సాంస్కృతిక మంత్రిత్వశాఖ నియమించిన సంప్రదింపుకమిటీకి వచ్చినఅనేక సమూనాల నుండి యీ 15 సమూనాలను ఎంపిక చేసినది.

భారత-పాక్ దేశాల మధ్య శాంతి సాధనకై తాష్కెంట్ ప్రకటనపై సంతకాలుచేసిన కొద్ది క్షణాలకే శాశ్వతంగా కన్నుమూసిన స్వర్గీయ శాస్త్రికి తాష్కెంట్ ప్రజల అభీష్టంపై శాశ్వత స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని ఉజ్బెక్ ప్రభుత్వం నిర్ణయించినది.

భారత దేశంలోను, రష్యాలోను సుప్రసిద్ధులైన శిల్పులు యీ పోటీలో పాల్గొన్నారు. ఎంపికచేసిన 15 సమూనాలలోను తాష్కెంట్-శాంతి నగరం" అనే సమూనా పేర్కొన దగినది. శాంతికి చిహ్నంగా ఒక వృత్తాకార నిర్మాణం. దాని మధ్యలో తాష్కెంట్ సమావేశ చిహ్నంగా ఒక త్రిభుజాకారపు స్థూపం యీ సమూనాలో ప్రత్యేకత.

ప్రధాని ఇందిర షిల్లాంగ్ రాక

షిల్లాంగ్, డిసెంబర్ 27 (యు.ఎన్.ఐ)

ప్రధాని ఇందిరాగాంధీ నేటిఉదయం ఇక్కడికి వచ్చారు. ఢిల్లీ నుండి ఇక్కడికి విమానంలో వచ్చిన ప్రధాని, సుమారు 60 మైళ్ళ దూరం హెలికాప్టర్‌లో పయనిస్తారు. గౌహతి నుండి అస్సామ్‌ముఖ్యమంత్రి శ్రీ బాలిహా ప్రధాని వెంట వచ్చారు. అస్సామ్ గిరిజనుల అఖిలపక్ష సంఘ సమావేశంలో ప్రసంగించిప్రధాని నేటి సాయంత్రం లక్నోకు జయలు దేరుతారు.

ఉఖుల్ సబ్‌డివిజన్‌లో నాగావిద్రోహుల దాడులు

పోలీసు కానిస్టేబుల్‌తోసహా నలుగురి మరణం

అంఖాల్, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

నాగా యువ నాగా విద్రోహుల ముఠాకు చెందినవారు శనివారం ఉఖుల్ సబ్‌డివిజన్‌లో ఒక పోలీసు కానిస్టేబుల్‌తోసహా నలుగురి మరణానికి కారణులయ్యారు. ఒక పోలీసు కానిస్టేబుల్ మొత్తం నలుగురు అమాయకులను మరణించారని మరొక పోలీసు కానిస్టేబుల్ తీవ్రంగా గాయపడ్డాడని ఇక్కడికి వచ్చిన సమాచారం ఎత్తి తెలుస్తోంది. ఉఖుల్ సబ్‌డివిజన్‌లో నిర్బంధప్రాంతం అమలులో ఉన్న ప్రాంతంలో ఈ సంఘర్షణ జరిగింది.

"రెండు వందల మంది సాయుధ నాగా విద్రోహులు, పాటాత్రుగా గస్తీ దళంపై దాడి చేసి కాల్పులు జరిపారు. కొన్ని గంటలసేపటివరకు కొనసాగిన కాల్పులు యెడతెరు కాల్పులలో, రెండు పక్షాలలోను కొందరు మరణించారు. అటు పిమ్మట నాగా విద్రోహులు నమీపంలో దిట్టమైన అడవులలోకి పారిపోయారని" ఈనాడు మాదంవల్ల తెలుస్తుంది.

గడచిన కొద్ది దినాలనుండి సాయుధ నాగా విద్రోహులు ఉఖుర్‌ల్ సబ్ డివిజన్‌లో నిర్బంధ ప్రాంతాలపై దాడులు జరిపి గ్రామస్థుల వద్ద నిర్బంధంగా పొమ్ములను వసూలు చేస్తున్నారనికూడా తెలియవస్తోంది.

బ్రిటన్‌కు దశాంశ పద్ధతి నాణెములు

లండన్ డిసెంబర్ 26 (ఎపిఎఫ్) 1971 ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి బ్రిటన్‌లో కూడా దశాంశ నాణెములను అమలుపరచడానికి ఏర్పాటులుపూర్తి అయినాయి.

స్పెషల్ ట్రెయిన్‌లలో కేరళకు బియ్యం సత్వర సరఫరా

ఏర్పాట్ల పరిశీలనకై అధికారి విజయవాడరాక

ఏర్పాట్లకులం, డిసెంబరు 27 (పి టి.ఐ)

ఆంధ్రనుండి బియ్యంనిల్వలను కేరళకు శీఘ్రంగా రవాణాచేసే ఏర్పాట్లు జరపడానికి ప్రభుత్వ ఆహారశాఖ అదనపు కార్యదర్శి నిన్నటిరోజున విజయవాడ వెళ్ళారని కేరళ గవర్నరు సలహాదారు శ్రీ ఎస్. ఇ. ఎస్. రాఘవాచారి, నేడు పత్రికా ప్రతినిధులకు ఇక్కడ చెప్పారు.

ఇప్పుడుఆంధ్రనుండి ఆహారధాన్యాలు కొనివచ్చే స్పెషల్ ట్రెయిన్‌లు కేరళకు సక్రమంగా వస్తున్నాయని ఆయన అన్నారు. స్పెషల్ ట్రెయిన్‌లను ఇంకా శీఘ్రంగావచ్చేటట్లు ఏర్పాటులను ఆహారశాఖ అదనపు కార్యదర్శి చేయగలరని కూడా ఆయన చెప్పారు.

ప్రస్తుతం కేరళలో బియ్యం పరిస్థితి, అదుపులో ఉన్నదని ఒక పత్రికా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు శ్రీ రాఘవాచారి జవాబు చెప్పారు.

రాయపూర్ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

డెహ్రాడూన్, డిసెంబర్ 27 (యుఎన్ఐ)

రాయిపూర్‌లోని భారత హెవీ ఎలక్ట్రికల్స్ ప్రాజెక్టుకు కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య ఆదివారం 8వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

86 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ ప్రాజెక్టు ఆసియాలో కెల్లా పెద్దవిద్యుత్సరికరాలఫ్యాక్టరీలల్లో ఒకటి.

దగ్గు, రొంప, గొంతుగ నొప్పి
పెప్స్
పెప్స్ తీసుకో, పెప్స్ వల్లే నివారణ!

ఇండియాకు సత్వర ఆహార సహాయానికై అంతర్జాతీయ స్థాయిలో సంఘం ఏర్పాటు

వాషింగ్టన్, డిసెంబర్ 27 (ఎపిఎఫ్)

భారతదేశానికి ఆహార సహాయం త్వరితగతిని అందించేటట్టు చేయడానికి గాను అనధికార హోదాలో ఒక అంతర్జాతీయ సహాయసంఘం ఏర్పాటైనది.

వాషింగ్టన్‌లో నిన్న ఈవిషయాన్ని ప్రకటించారు.

ప్రపంచ, ఆహార, జనాభా సమస్యల పరిష్కార సంఘం అనే పేరుతో ఈ బృందం వారు వ్యవహరిస్తారు.

సంఘం సభ్యులలో పాల్ హాఫ్మన్ వంటి అధికారులు కూడా ఉన్నారు.

స్కాటిష్ రైతు సర్ జాన్ బొయిడ్ కిర్ ఈ సంఘానికి అధ్యక్షుడు.

ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా రోడ్నీ కర్టన్ వ్యవహరిస్తారు.

కలకత్తాలో ఈవారం బియ్యం ఇవ్వరాదు

కలకత్తా, డిసెంబరు 26 (పి. టి. ఐ)

కలకత్తాలో ఈవారం ఇచ్చే రేషన్ కోటాలో బియ్యం ఇవ్వరాదని ముఖ్యమంత్రి పి. సి. సేన్ ప్రకటించారు. బియ్యానికి బదులు గోధుమలే ఇస్తారు.

ప్రోటీన్ ఆహారంపై అంతర్జాతీయ సదస్సు

బెంగుళూరు, డిసెంబర్ 27 (యు.ఎన్.ఐ)

ప్రోటీన్ ఆహార పదార్థాలను గురించి మైసూర్ లోని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో వచ్చే జూన్ 27 నుండి జూలై 4వ తేదీవరకు అంతర్జాతీయ సర్వాగోష్ఠి జరుగుతుంది

అవినీతి, అక్రమ లాభార్జన నిరోధానికి దేశవ్యాప్త ఉద్యమం

మహిళలకు శ్రీమతి జాబ్‌వాలా ఉద్బోధ

బాలాఘాట్ (ఒరిస్సా), డిసెంబర్ 27 (పి.టి.ఐ)

జాతి జీవితంలో అవినీతి పాతుకుని పోవడంవల్ల ప్రతిష్ఠ్యాతిభవిష్యత్తుకు ప్రమాదం ఏర్పడినదని. దేశంలో తలెత్తిన అలజడులకు అశాంతికగల కారణాలలో అవినీతి ఒకటని అ ఖిల భారత మహిళా మహాసభ అధ్యక్షులు శ్రీమతి జాబ్‌వాలా అన్నారు.

మహిళా మహాసభ 36వ. వార్షిక సమావేశానికి అధ్యక్షత వ హిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

"మనము ప్రజాస్వామిక జీవనవిధానాన్ని ఎన్నుకున్నాము. ఈ విధానాన్ని కొనసాగించాలంటే తొలుత అందరికి కడుపునిండా తిండి లభించేట్టుచూడాలి" అని ఆమె అన్నారు.

నిత్యావసర వస్తువులధరలు అనుదినం పెరిగిపోతున్నందున సామాన్యుని జీవితం దుర్భరంగా తయారయినది. తరుణోపాయం కనుచూపుమేరలో కానరావడం లేదు. పైగా రాష్ట్రాల మధ్య సరిహద్దు విషయమై నదీజలాల విషయమై వివాదాలు పెరిగిపోవడం వివిధ రాజకీయ పార్టీలు ఈ సమస్యల పరిష్కారంలో సహకరించక పోగా పరిస్థితులను వివమింప జేస్తున్నాయి.

ఈ పరిస్థితులలో ప్రజలకు కొంతసేవ చేయడానికై మహిళా మహాసభ ఆధ్వర్యాన వివిధ ప్రాంతాలలో సంఘాలు ఏర్పడినవి. కాని అక్రమ నిల్వలద్వారా అతిగా లాభార్జనకు ఒడిగట్టుతూ ఉన్న వర్తకుల కార్యకలాపాలను నిరోధించడానికై ప్రజలు స్వయంగా కదిలి పని చేసేట్టు చేయవలసిన అవశ్యకత కలదని ఆమె అన్నారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలలో జనాభా పెరుగుదల ఒకటని కుటుంబనియంత్రణ పద్ధతి ఆమలుకు నిర్విరామంగా కృషిచేయ వలసి ఉంటుదని. సంతాననిరోధానికి అనుదినం కొత్తపద్ధతులు కనిపెట్టబడుతున్నాయని మన ప్రభుత్వంపై ప్రజలపైగల తుల్యహత్తర బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలంటే పాంథిక చైతన్యం గల మహిళా కార్యకర్తలు నిర్విరామంగా కృషిచేయవలసి ఉంటుందని శ్రీమతి జాబ్‌వాలా అన్నారు.

దురదృష్టవశాత్తు దేశంలో వివిధ ప్రాంతాలలో విద్యార్థుల అలజడులు తలెత్తినవి. ఉపాధ్యాయనివట్ట సమాజానికి విద్యార్థులకుగల గౌరవాభిమానాలు దినదినం దిగజారిపోతున్నాయని ఆమెఅన్నారు.

తల్లిగా పోషకురాలుగా తమకు గల అవకాశాన్ని వినియోగించిఈ అలజడుల పరిణామాలను హెచ్చరించివిద్యార్థులను దారిలో పెట్టడానికి ప్రయత్నించాలని శ్రీమతి జాబ్‌వాలా దేశంలోని మహిళలకు విజ్ఞప్తి చేసారు.

కాల గమనంతోపాటు మహిళలకు లభిస్తున్న హక్కులు, అవకాశాలు, సౌకర్యాలను గురించి దేశంలో మారుమూల ప్రాంతాలలో గల మహిళలకు తెలియదని వారికి ఈ విషయం తెలియజేసి ఈ సౌకర్యాలనుండి వారు ప్రయోజనం పొందేట్లు చూడాలని ఆమె విజ్ఞప్తి చేసారు.

భీల్ ఉద్యోగుల తెలుగు సాహితీసమితి సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 27

స్థానిక జీవితబీమాఉద్యోగుల తెలుగు సాహితీసమితి సమావేశం సమితి అధ్యక్షుడు శ్రీ మారివేంకటేశ్వరు అధ్యక్షతన ఈనెల 24వ తేదీన జీవన్‌ప్రకాశ్ భవనంలో జరిగింది న్యూజైన్సు కళాశాల తెలుగు భాషాధ్యాపకులు శ్రీ అరిపిరాల విశ్వం ప్రధానఅతిథిగా విచ్చేశారు.

శ్రీయుతులు సంకాపాంబశివరావు, జి. ఆర్. కృష్ణ, టి. వి. రామారావు అన్నదానం లక్ష్మీనారాయణ, ఎన్. సి. టి. ఆచార్యులు, ఎన్. ఆర్. సిద్దయ్య, కె. నాగేశ్వరరావు స్థానం భావనారాయణ, నరసింహశర్మ, వారికినచ్చిన ఆధునిక గ్రంథాలలోని ప్రధాన ఘట్టాలను సోదాహరణంగా వివరించారు.

ప్రధాన అతిథి శ్రీ విశ్వం, ముగింపు ప్రసంగంలో వక్తలు చెప్పిన పుస్తకాలను గురించి ప్రస్తావించి పద్యుల పరవశాన్ని ఉత్తేజపరచారు.



నేషనల్ సర్కస్‌కు ఈ నెల 22వ తేదీనాడు సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో తాత్కాలిక ప్రాంతీయ సేనాధికారి కర్నల్ హుసేన్ లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపిన దృశ్యం.

31 న రాష్ట్రవ్యాప్తంగా గోరజాసమితి హర్తాల్

విజయవాడ, డిసెంబర్ 27 (పిటిఐ)

ఈ నెల 31వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత పద్ధతిలో హర్తాళ్ జరపడానికి అఖిల భారత గోరజా మహాత్మియాన సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నిశ్చయించినదని కార్యదర్శి శ్రీ టి. ఎల్. నారాయణ నేడు జారీ చేసిన పత్రికా ప్రకటనలో తెలియచేసారు

ఆ రోజు సామూహిక ప్రార్థనలు నిరాహార దీక్ష, నిరసన సభలు జరుపుతారు.

గోవధను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం శాసనం నిర్మించాలన్న కోర్కెపై ఒత్తిడి తెచ్చే నిమిత్తం అఖిల భారత గోరజా మహాత్మియాన సమితి ఆదేశానుసారం హర్తాళ్ జరుగుతుందని ఆ ప్రకటనలో వివరించారు.

ప్రజల అభిమతమే కాశ్మీర్ విలీనానికి ప్రబల హేతువు

సర్దార్ పటేల్ స్మారకోపన్యాసంలో రాష్ట్రపతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

కాశ్మీర్‌లోని ప్రజాస్వామిక శక్తులన్నీ అనుకూలంగా ఉన్నాయని రూఢి పరుచుకొన్నమీదటనే, ఆరాష్ట్రాన్ని విలీనం చేసుకోవాలని భారత ప్రభుత్వం ఆనాడు నిర్ణయం గైకొన్నది అని బొంబాయి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ శ్రీ పి. వి. గజేంద్రగడ్కర్ చెడికడ అన్నారు.

సర్దార్ పటేల్ స్మారకోపన్యాస కార్యక్రమంలో తొలిప్రసంగం చేస్తూ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి పై విధంగా అన్నారు. "కాశ్మీర్ సమస్య పూర్వాపరాలు" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. శ్రీ గజేంద్ర గడ్కర్ ఇంకా యిలా అన్నారు:—1947 ఆగస్టు 15వ తేదీ నాటి మహారాజాహరిసింగ్ సర్వాధికారి ప్రతిపత్తికలరాజ్యాధినేత స్వతంత్ర ప్రతిపత్తికల తమ ప్రాంతాన్ని భారత పాకిస్తాన్‌లలో దేనిలో విలీనం చేయటానికైనా ఆయన సంపూర్ణ స్వేచ్ఛ కలిగి ఉన్నారు.

తమ భవిష్యత్ప్రతిపత్తి గురించి నిర్ణయంగైకొనటానికైనా సంస్థానాధీశులు పూర్తి అధికారం కలిగి ఉన్నారనే విషయాన్ని మహమ్మదలీ జిన్నా వాయకత్వాన ఉన్న ముస్లిం లీగ్ గుర్తించింది. తమ రాజకీయ విధానానికి విరుద్ధమని ఆయన సంస్థానాల ప్రజల అభిమతానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టీకరిస్తూ భారత జాతీయ కాంగ్రెస్ కూడా ఆ సూత్రాన్ని అంగీకరించింది.

కాశ్మీర్ చరిత్రలోని అత్యంత క్లిష్ట సమయంలో, స్వర్గీయనెహ్రూ ఆయన ప్రభుత్వం అవలంబించిన వైఖరి ప్రజాస్వామ్య దృక్పథంలో కూడినదనే విషయంరుజువైంది. 1947పాక్ సాయుధ మూకలు దాడి చేసినప్పుడు, ఆ రాష్ట్రాన్ని విలీనంచేసుకొని, సహాయం చేయాలని ప్రధాని నెహ్రూ గైకొన్న నిర్ణయం. మహారాజా అభిప్రాయాన్ని ప్రజలు కూడా సమర్థిస్తున్నారనే జాని పైనే ఆధారపడి ఉన్నది.

షేక్ అబ్దుల్లా కాశ్మీర్ కు అప్రతిహత నాయకుడని, రాష్ట్ర ప్రజాస్వామ్య ప్రజల వాణికి ఆయన ప్రతినిధి అనే విషయం నెహ్రూకు అప్పుడు తెలుసు. కాశ్మీర్ మహారాజా నిర్ణయాన్ని షేక్ అబ్దుల్లా కూడా బలపరచిన విమ్మటనే రాష్ట్రానికి సహాయం చేయటానికి నెహ్రూ సమ్మతించారు.

భారత దేశంలో విలీనం కావాలని మహారాజా నిర్ణయం గైకొనేలా చేయటానికి భారత ప్రభుత్వం ఒత్తిడిలేనిందనే ఆరోపణ నిరాధారం పాకిస్తాన్ లో కాశ్మీర్ ను విలీనంచేయాలని నిర్ణయించుకొంటే, సర్దార్ పటేల్ ఆధ్వర్యాన ఉన్న భారత సంస్థానాలమంత్రిత్వశాఖ అడ్డుచెప్పేదని మహారాజా హరిసింగ్‌కు లార్డ్ మౌంట్ బాటన్ స్పష్టంగా తెలిపారు. మహారాజా స్వేచ్ఛగా తన అభిమతానుసారమే నిర్ణయం గైకొన్నారు. పాకిస్తాన్ జరిపినదాడే ఆయన భారత దేశంలో విలీనానికి నిర్ణయించుకోవడానికి కారణంగా పనిచేసింది.

వాస్తవం యిలా ఉండగా, భారత దేశంపై పాకిస్తాన్ అసత్యమైన తీవ్ర ఆరోపణలచేస్తోన్నే చేసింది. కాశ్మీర్ పై జరిగిన సాయుధ విమానాల దాడితో తమ దేశానికి సంబంధంలేదనిభద్రతా మండలిలో పాకిస్తాన్ వాదించింది. భద్రతా మండలి తీర్మానం రీత్యా తన బాధ్యతలను నిర్వర్తించటానికి సైతం పాకిస్తాన్ నిరాకరించింది.

సైనికంగా పరిస్థితి తనకు ప్రతికూలంగా ఉన్న కారణంగానే యుద్ధ విరమణకు పాకిస్తాన్ అంగీకరించింది. ఉభయదేశాల మధ్య శాంతి దోహదం చేయగలదనే ఉద్దేశ్యంతోనే భారత దేశం యుద్ధ విరమణ ఒప్పందంపై సంతకం చేసింది. సైనికంగా పరిస్థితి తమకు అనుకూలంగా ఉన్నా కూడా సైనిక చర్య అనుసరిస్తోమని భారత దేశం అంగీకరించింది.

భద్రతామండలి కాశ్మీర్ సమస్యపై ఆమోదించిన తీర్మానాలలో మూడు ముఖ్యమైనవి. వాటిని పురస్కరించుకొని నిర్వహించవలసిన విధులను పాకిస్తాన్ మొదట నిర్లక్ష్యం చేసింది. ఆ విమ్మట భారత దేశంకూడా వాటిని పాటించలేదు. పాకిస్తాన్ తన బాధ్యతలను నిర్వర్తించక పోవటంవల్లనే జనవాక్య సేకరణ సాధ్యపడలేదు. కాశ్మీర్ సమస్య అంతటికీ అవేకీలకం. అయితే పలుకుబడికల అగ్రరాజ్యాలు కొన్ని రాజకీయంగా చేస్తున్న ఒత్తిడులవల్ల భద్రతామండలి ఎప్పటికప్పుడు మౌలిక సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నది.

1947-65 సంవత్సరాల మధ్య కాలంలో అమెరికానుండి సమృద్ధిగా పొందిన ఆయుధాలబలంతో భారత దేశాన్ని లోబరుచుకోవచ్చునా లేదా అనే విషయం తేల్చుకోటానికే 1965లో రెండవసారిగా పాకిస్తాన్ దురాక్రమణకు పూనుకొన్నది. ఈ సందర్భంలో కూడా అతిక్రమణ జరిపిన సాయుధ మూకలతో తనకు సంబంధంలేదనే పాకిస్తాన్ వాదించింది.

తాము దాడిజరిపితే అయోమయంలో కాశ్మీర్ లో తిరుగుబాటు చెలరేగగలదని తాము సాగిస్తూవచ్చిన ప్రచారం నిజమేనని ప్రాంతి పాకిస్తాన్ లోనైనది. అదికల్ల అని తేలినది. కాశ్మీర్ ప్రజలు-హిందువులు, ముస్లిములు యావన్మంది సమైక్యంగా ధైర్యంగా ప్రతిఘటించారనే సత్యం యావత్ప్రపంచానికి విదితమైనది.

కాశ్మీర్‌కు భారతదేశానికి భిన్నవ్రాయంగా పరిష్కారం చేస్తు. హిందూ ముస్లిమ్‌లమధ్య సౌభ్రాతృత్వ సంబంధాలుఎంతో కాలంగా ఉన్నాయి

సంస్కృత సాహిత్యవిశారదులు కాశ్మీర్ ప్రముఖపాత్ర వహించింది. ఆ రాష్ట్రంలో ప్రజలు మాట్లాడేభాష పెక్కుభాషల సమ్మేళనంవల్ల ఆవిర్భవించినది.

బ్రిటిష్ పాలనాయుగంలో రాష్ట్రం నిరంకుశరాజకీయ పాలనలో మగ్గిపోయినది. అక్కడి ప్రజాబాహాటాలకు కాంగ్రెస్ మద్దతుఇచ్చింది. సంస్థానాధీశులతో పైరం తెచ్చుకోరాదనుకొన్న జిన్ ప్రజాఉద్యమానికి దూరంగా ఉండటం జరిగింది.

ప్రయాణీకుని నిజాయితీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 27

నిన్న కోఠీ బస్సుస్టాండ్‌వద్ద ప్రయాణీకుడు కోల్పోయిన శివేల రూపాయల నగదు తిరిగి ఆయనకు లభించినది

కృష్ణాజిల్లా దివి తాలూకాకు చెందిన హనుమంతరావుఅను ప్రయాణీకునికు ఈ పర్సు లభించినది. విష్ణుదత్ అనే వ్యాసిన్న ఒక విజిటింగ్ కార్డు అదే పర్సులో లభించినది.

విష్ణుదత్ తన పర్సును పోగొట్టుకుని ఎలాగైనా తిరిగి వస్తాడనే ఆశతో శ్రీ హనుమంతరావు బస్సు స్టాండులోనే కొంత సేపు నిరీక్షించారు

అరగంట నిరీక్షించిన తరువాత ఆయన అంచనా సరియైనదేనని రుజువయినది.

ఎంతో ఆందోళనతో పర్సుకోసం గాలిస్తూ కోఠీబస్సుస్టాండ్‌కు విష్ణుదత్ రానే వచ్చాడు.

హనుమంతరావు పర్సును ఆయనకు అప్పగించాడు. విష్ణుదత్ ఆనందానికి మేరలేదు.

దళారీపద్ధతి అమలుకై విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 27

దళారీ పద్ధతి తూనికలు కొలతలు అమలులో ప్రజాసహకారానికై విజ్ఞప్తి చేస్తూ తూనికలు-కొలతల శాఖ అధికారులు ఒక ప్రకటన చేసారు.

పూర్వపుకొలతలు తూనికలు ఉపయోగించే వర్తకులను గురించి ప్రజలు నిర్భయంగా చెప్తే అధికారులు తగు చర్య గైకొనగలరని ప్రకటనలో వివరించారు

గాంధీకొండపై స్తూపం, గ్రంథాలయంఏర్పాటుకు నిధి మంజూరు

ఏలూరు, డిసెంబర్ 27 (పి.టి.ఐ)

విజయవాడలోని గాంధీ పర్వతంపై ఐదువేల రూపాయిల వ్యయంతో ఒక గాంధీ స్తూపాన్ని, గాంధీ స్మారక గ్రంథాలయాన్ని ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారకనిధి నిర్మిస్తుంది.

ఈ మొత్తాన్ని గాంధీ స్మారకనిధికి ఇవ్వడానికై పశ్చిమ గోదావరిజిల్లాపరిషత్తు స్థాయీ సంఘం నేడు ఆమోదించింది.

పౌష్టికాహార నిర్ణయం అమూల్య మూలికలకై పరిశోధన అవసరం

ఔషధాల ఉత్పత్తిదారులకు బీహార్ ఆరోగ్యమంత్రి ఉద్బోధ

పాట్నా, డిసెంబరు 27 (పిటిఐ)

నూతన మూలికలకై జరిపే పరిశోధనా కృషిలోపాటు, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే పౌష్టికాహార సందర్భంలో కూడా పరిశోధనలు జరపడం మిక్కిలి అవసరమని బిహార్ ఆరోగ్యమంత్రి ఎస్. అవ్వారి నేడు ఇక్కడ సూచించారు. దేశంలో ప్రధానంగా లభించే ధాన్యాలు. ఇతర ఆహార పదార్థాల సందర్భంలో నూతన ప్రయోగాలు జరపడంవల్ల కాటక పరిస్థితులను తట్టుకోగల ప్రత్యామ్నాయ మార్గాలు లభిస్తాయి.

భారతదేశపు ఔషధముల ఉత్పత్తిదారుల సంఘ 12వ వార్షికోత్సవంలో, అవ్వారి ఇక్కడ ప్రారంభిస్తూ, ఔషధముల ఉత్పత్తి సంబంధించిన విజ్ఞాన శాస్త్రప్రాధాన్యాన్ని వైద్య విద్యార్థులకు బోధించ నవసరంలేదని చెప్పారు. క్రొత్తమూలికలకై జరిపే పరిశోధనా కృషికూడా ప్రధానమైనదే. శరీర శాస్త్రంలోను వస్తుజ్ఞాన శాస్త్రంలోను ప్రతిభ నార్జించగలిగిన వైద్య విద్యార్థులు భావికాలంలో ఉత్తమ వైద్యులుగా రాణించగలరని కూడా శ్రీ అవ్వారి చెప్పారు.

పటిష్టంగాను, శీఘ్రంగాను వ్యాధులను నివారించడానికి ప్రయోజనకరమైన అమూల్య మౌలికలపై నిరంతరం పరిశోధన జరగాలని శ్రీ అవ్వారి వక్కాణించారు. కాని అట్టి మూలికం జరిపి సామాన్య ప్రజలందరికి అందుబాటులో ఉండేటట్లుగా చేయాలని ఆయన ఔషధముల ఉత్పత్తిదారులకు విజ్ఞప్తి చేశారు. చోటా నాగపూర్ అరణ్య ప్రాంతాలలో లభించే వివిధ మూలికల సందర్భంలో కూడా సముచితమైన పరిశోధనలు జరపడం మిక్కిలి అవసరమని ఆయన తెలిపారు.

గోవధ నిషేధ సమస్య పరిశీలనకు వెంటనే సంఘం నియమించాలి

ద్వారకా పీఠాధిపతి విజ్ఞప్తి

వీరంగాం (గుజరాత్) డిసెంబరు 27 (పి. టి. ఐ.)

గోవధను సంపూర్ణంగా నిషేధించే సమస్యను పరిశీలించడానికై కేంద్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించి, ఇందుకొనం నివారాదీక్ష జరుపుతున్న పూరీ పీఠం శ్రీ శంకరాచార్య తదితర సాధువుల అమూల్య ప్రాణాలను కాపాడాలని ద్వారకా పీఠం శ్రీ శంకరాచార్య నేడు విజ్ఞప్తి చేశారు.

ద్వారక జగద్గురువు నేడు రాష్ట్రపతికి, ప్రధానికి, కేంద్ర హోమ్ శాఖ మంత్రికి పంపిన తంతులలో" అంగీకార యోగ్యమైన కాని సంత్ ఫతేసింగ్ కోరికలను" అంగీకరిస్తూ ఒక సంఘాన్ని నియమిస్తామన్నడం ద్వారా ఆకల్లోలిత ప్రాంతంలో శాంతిని నెలకొల్పారు; అలాగే పూరీ శంకరాచార్య "న్యాయబద్ధమైన కోరికను" తీర్చడానికై ప్రభుత్వం వెంటనే ఒక సంఘాన్ని నియమించాలని కోరారు. ఈసందర్భంలో పూరీ శంకరాచార్య గోరజా మహాత్మియాన సమితి, ప్రభుత్వం ప్రతినిధులు ఉండాలని ఆయన పేర్కొన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వానికి సహకరించడానికై కృషిచేయాలని శ్రీ అయ ప్రకాశ్ నారాయణ్, ఆచార్య వినోబా భావేలకుకూడా ద్వారక శంకరాచార్య విజ్ఞప్తి చేశారు.

జనసంఘ్ నాయకుడు బచ్‌రాజ్ వ్యాస్ నగరానికి 30న రాక

హైదరాబాద్, డిసెంబర్ 27

భారతీయ జనసంఘ్ నాయకుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ డిసెంబరు 30 వ తేదీన నగరానికి విచ్చేస్తున్నారు. ఆయన 31వ తేదీన ఇక్కడ పురప్రజల కార్యకర్తల సభలో ఉపన్యసించి జనవరి 1వ తేదీన బయలుదేరి కలకత్తా వెడతారు.

క్రీస్తు పూర్వం ఏడవ శతాబ్దంనాటి దుర్గం

సోవియట్ ఆర్మేనియాలోని కార్మీర్-బ్లుర్ వద్ద చారిత్రక తవ్వకాలు పూర్తి అయాయి. ఆ తవ్వకాలలో 148 గదులు గల ఒక ప్రాచీన దుర్గం కట్టడపు ప్లాను బైటపడింది. ఇంకా తవ్వకం జరగవలసిన మిగతా వాలుగు ఆవరణలు వచ్చే సంవత్సరం తవ్వబడతాయి.

ఆ పనికూడా అయితే క్రీ.పూ. 7 వ శతాబ్దానికి చెందిన ఉరర్తు దుర్గం తవ్వకం పూర్తి అవుతుందన్న మాట. ఆ దుర్గానికి ఆర్మేనియన్ యుద్ధదేవత అయిన తైషేబా పేరు పెట్టబడింది.

అద్భుతమైన యీ చారిత్రక చిహ్నాన్ని పరిశీలిస్తే ప్రాచీన ఉరర్తు రాజ్యపు సంస్కృతికి సంబంధించిన అనేక వస్తువులు లభిస్తాయి ఈ కార్మీర్-బ్లుర్ చారిత్రక తవ్వకాలలో దొరికిన కొన్ని వస్తువులు ఆర్మేనియా ప్రభుత్వ చారిత్రక వస్తు ప్రదర్శన శాలలో వుంచబడ్డాయి. వాటిలో కంచుతోను, పింగాణీతోనూ చేసిన అందమైన వస్తువులు, అలంకరణ సామగ్రి, ఆయుధాలు పనిముట్లు, దాక్షిణ సారాయిని పోసే పెద్ద జాడీ, కంచును కరగబెట్టే పెద్ద కొట్టి, శరాకార లిపి చెక్కబడిన రాళ్లు మొదలైనవి వున్నాయి. ఆ మ్యూజియంలో ప్రదర్శింపబడిన బంగారు, వెండి ఆభరణాలు, ఆరోజుల లో ఉరర్తు రాష్ట్రంలో అభివృద్ధి చెందిన ఆభరణ కళయొక్క ఉన్నత ప్రమాణాలను తెలియజేస్తాయి. ఆ ప్రాచీన దుర్గపు చారిత్రక ప్రతిపాదనగా రాణికి సంబంధించిన మృణ్మయ పలకాలు కూడా అక్కడ ప్రదర్శింపబడుతున్నాయి. ఆ పలకాల మీద శరాకార లిపిలో రాయబడి వుంది.

ఆర్మేనియాలో వివిధ శాస్త్ర పరిశోధక సంస్థలకు చెందిన శాస్త్ర నిపుణులు ఈ కార్మీర్-బ్లుర్ పరిశోధనలో పాల్గొన్నారు. ఆ కాలంలో గృహనిర్మాణాలకు, ఇతర పనులకు ఉపయోగించిన వివిధ రకాల కలప ఎటువంటిదో నిరూపణ చేయబడింది. ఆ దుర్గం ముట్టడింపబడినప్పుడు అగ్నికి ఆహుతి అయి చనిపోయిన జంతువుల ఎముకలు కూడా పరిశీలింపబడ్డాయి. అక్కడవున్న ధాన్యాగారాలను, పండ్లు, మొదలైన వాటిని నిల్వచేసేవుంచే గదులను చూస్తే ఆ కాలంలో ఉరర్తులో వ్యవసాయం ఉన్నత స్థాయికి అభివృద్ధి చెందినదని బోధపడుతుంది. అక్కడ దొరికిన దళదళకాల ధ్రాక్షపళ్ళ అవశేషాలు ప్రత్యేకించి ఆసక్తి దాయకంగా వున్నాయి, కార్మీర్-బ్లుర్ కు సమీపంలోనున్న రజ్దాన్ నది నుండి, ఉరర్తు ప్రజలు ఒక పెద్ద పొరంగాన్ని నిర్మించారు. ఆ పొరంగంగుండా, నదికి కుడివైపునవున్న పంటచేలకు నీటి సరఫరా అయ్యేది.

ఉరర్తు రాజుల శిలా శాసనాలు

కార్మీర్-బ్లుర్ తవ్వకాలలో ఒకదేవాలయ పునాదులలో దొరికిన శిలాశాసనాన్ని గురించి, ఆ పరిశోధక బృంద సభ్యులైన ఎస్. అస్త్వాన్ రచించిన ఒకగ్రంథాన్ని ఆర్మేనియన్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు శాలాకు ప్రచురణాలయంవారు త్వరలోనే ప్రచురిస్తారు. ఆజా ప్రాంతంలో వున్న తైషేబయనీ నగరాన్ని పరిపాలించిన రూసా రాజు అయిదు దేవాలయాలను నిర్మించాడని ఆ శిలా శాసనంలో రాయబడి వుంది. ఉరర్తు ప్రజలు ఆరాధించవలసిన దేవుళ్ల పేర్లు, వారిగౌరవార్థం ఆచరించవలసిన క్రతువులు మొదలైనవి అందులో వివరించబడ్డాయి. కల్దిదేవతకు బలియిచ్చే జంతువులను చంపడానికి రాజు ఏర్పాటు చేసిన ఆయుధాలను గురించిన వివరాలు చాలా ఆసక్తి దాయకంగా వున్నాయి. కార్మీర్-బ్లుర్ తవ్వకాలలో అనేకశకంచు శిరస్త్రాణాలు, డాలులు మొదలైనవి దొరికాయి. వాటిమీద ఉరర్తు రాజుల బొమ్మలు చిత్రించబడి వున్నాయి. అవన్నీ కూడా కల్దిదేవతకు అంకితం ఇవ్వబడ్డాయి.

జంతువులను బలియిచ్చే ప్రదేశాలు కూడా ఆ తవ్వకాలలో కనుగొనబడ్డాయి. ఒక గదినిండా, బలి ఇవ్వబడిన జంతువుల ఎముకలు కనిపించాయి ఎస్. మెజుమ్యాన్ వాటిని పరిశీలించి అవి బలి ఇవ్వబడిన జంతువుల మెడ పూసలు. ఎడుమర ముక్క ఎముకలని నిర్ధారణ చేశారు.

అదేవిధంగా కార్మీర్-బ్లుర్ కూడా ఒక పురాతత్వ శాస్త్రజ్ఞుల అవుతుంది. దానిని సంస్థ్ జేవాడ్ యెరెవాన్ నగరపు ప్రాచీన చరిత్రను గురించి తెలుస్తుంది.

(నోవోస్తి వార్తా సంస్థ)

బి.బి.పియోట్రోవిస్కీ

(ఆర్మేనియన్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు సభ్యులు, కార్మీర్-బ్లుర్ పురావస్తు పరిశోధక బృందం అధిపతి)

బలేరియానుండి 11 కోట్ల మేర రుణసహాయ స్వీకరణకు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 (పి టి ఐ)

11 కోట్ల 25 లక్షల రూపాయల మేరకు బల్గేరియా ఇవ్వజూపిన రుణ సహాయాన్ని స్వీకరించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది

బల్గేరియా ప్రభుత్వం ఇవ్వజూపిన రుణసహాయాన్ని ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎ. ఎఫ్. పి. ఆర్ ఆమోదించారు. ఈ రుణసహాయం ఆ దేశపు ఎగుమతి దిగుమతి బ్యాంకు ద్వారా అందుతుంది. ఈ రుణం ఆ దేశపు ఎగుమతి దిగుమతి బ్యాంకు ద్వారా అందుతుంది. ఈ రుణం ఆ దేశపు ఎగుమతి దిగుమతి బ్యాంకు ద్వారా అందుతుంది.

ఇండియా సహాయార్థం వాషింగ్టన్‌లో స్వచ్ఛంద సేవా సంస్థ

వాషింగ్టన్, డిసెంబర్ 27 (ఎ.ఎఫ్.పి)

భారత దేశానికి ఆహార పదార్థాల సరఫరాను త్వరితగతిని అందించడానికై ఒక స్వచ్ఛంద అంతర్జాతీయ సహాయక సంఘం ఏర్పాటు కానున్నదని నిన్న వాషింగ్టన్‌లో ప్రకటించారు.

ప్రపంచ ఆహార, జనాభా, సంక్షేమ బాధితుల సహాయక సంఘం పేరుతో ఏర్పడనున్న ఈ సంస్థలో ప్రభుత్వాధికారులను కూడా సభ్యులుగా చేర్చుకొంటారని ఈ సంఘంలో చేరనున్న డెమొక్రాటిక్ పార్లమెంటు సభ్యుడు రిచర్డ్ ఎల్. ఒట్టింగర్ సహాయకోద్యోగి పాల్ పోస్‌బర్గ్ చెప్పారు.

ఈ సంఘానికి స్కాట్ వ్యవసాయ వేత్త సర్ జాన్ బాయిడ్ ఓర్ అధ్యక్షుడుగాను, రాడ్నీ క్లర్‌మన్ నిర్వాహక కార్యదర్శిగాను ఉంటారు.

హత్యాభియోగం కొట్టివేత

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 27

హత్య, దొంగతనం నేరాలకుగాను పి. చంద్రరావుపనే వ్యక్తికి క్రింది కోర్టు విధించిన మరణశిక్షను హైకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు శ్రీ మెర్చుగిడ్డి అహ్మద్ శ్రీగోపాలరావు ఎత్తివేసి కొట్టివేసారు. దొంగ సొత్తు కలిగిఉన్న నేరానికిగాను ముద్దాయికి మూడు సంవత్సరాల కఠినశిక్షను విధిస్తూ న్యాయమూర్తులు తీర్పుచెప్పారు.

చంద్రరావు పది సంవత్సరాల బాలిక పుష్పవతిని మోసగించి ఇంటి నుండి తీసుకు వెళ్లాడని. బాలికను హత్యచేసి చెవులకున్న లోలకులను కాజేసాడని ప్రాసిక్యూషన్ వారి కథనం ముద్దాయి బాలిక మృత కళేబరాన్ని కాకినాడ రేవు ప్రాంతంలో పారవేసాడని, ఆ తర్వాత బాలిక తండ్రి వద్దకు వెళ్లి నేరాన్ని ఒప్పుకున్నాడని కూడా ప్రాసిక్యూషన్ వారు ఆరోపించారు.

హత్య, దొంగతనం, సాక్ష్యాధారాలను లేకుండా చేయడం-నేరాలకుగాను ముద్దాయిపై ప్రాసిక్యూషన్ దాఖలు చేసారు. సెషన్స్ జడ్జి ముద్దాయికి మరణశిక్ష విధించారు.

సాక్ష్యాధారాలు సమ్మదగినవిగా లేవని న్యాయమూర్తులు భావించారు. ఐతే దొంగసొత్తును కలిగిఉన్న నేరంపై మూడు సంవత్సరాల కఠిన శిక్ష విధించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభుత్వ పక్షాన, శ్రీ ఎస్. రామచంద్రరావు నిందితుని పక్షాన వాదించారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, డిసెంబర్ 27

గుంటూరులోని సెంట్రల్ లేఫ్ యన్ మూర్తులకు, పనివారలకుమధ్య తలెత్తిన పారిశ్రామిక వివాదాన్ని తీర్చుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదించింది.

సైగాన్‌లో రేవు కార్మికుల సమ్మె

అమెరికన్ సైనికులే నౌకలనుండి సరుకులు దింపుకొనవలసిన స్థితి

సైగాన్, డిసెంబర్ 27 (రాయిటర్)

సైగాన్‌లో రేవు కార్మికులు సమ్మె చేస్తున్న కారణంగా అమెరికన్ సైనికులే నౌకలనుండి సరుకులను స్వయంగా దింపుకొనవలసి వచ్చింది.

2500మంది వియత్నామ్ రేవు కార్మికులు నిన్నటినుండి సమ్మె చేస్తున్నారు. కొందరు పనివారి తొలగింపుపట్ల నిరసనగా ఈ సమ్మె జరుగుతుంది. సైనిక సరఫరాలను నౌకలనుండి దింపటానికై ప్రత్యేకంగా నిర్మించిన దానిలో 600 మంది వియత్నామ్ కార్మికులను తొలగించి వారిస్థానాలలో అమెరికన్ సైనికులను నియమించటం ఈ సమ్మెకుదారితీసింది. అమెరికన్ నౌకల విషయంలో మాత్రమే తాము సమ్మెను పాటిస్తున్నట్లుయూనియన్ నాయకులు ప్రకటించారు.

మంత్రుల పర్యటనలు

ఆర్థిక, పరిశ్రమల శాఖా మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి డిసెంబర్ 29న కర్నూలుకు బైయలుదేరివెళ్తారు. మర్నాడు గుత్తిని సందర్శిస్తారు తర్వాత అనంతపురంలో జిల్లా పరిశ్రమల, వ్యవసాయ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు. డిసెంబర్ 31న తిరిగి రాజధాని చేరుకుంటారు.

* * *

పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య జనవరి 1వ తేదీన పట్నంకు బయలుదేరి వెళ్తారు. మర్నాడు విరు తిరిగి రాజధాని చేరుకుంటారు.

అభ్యంతరకర ప్రచురణల జప్తు

హైదరాబాద్, డిసెంబర్ 27

దిగంబర్ చంద్ విశ్వేశ్వర్, సత్యనారాయణ పేర్లుగల రెండు పబ్లిషర్స్ పు

వాణిజ్యభూమి

బొంబాయిమార్కెట్ లోనూనె గింజలధరమంతా పెరుగుదల

బొంబాయి, డిసెంబర్ 27

బొంబాయి నూనెగింజల మార్కెట్ లో నేడు వేరుసెనగ (రెడీ) వేరుసెనగనూనె (రెడీ) అముదాలు (రెడీ) ధరలు పెరుగుదల చూపాయి. అముదాల నిల్వలు (పాతపంట) తగ్గిపోవడమే ఈ పెరుగుదల దోరణికి కారణమని తెలుస్తూంది. వాయిదా మార్కెట్ లోధరలు ప్రారంభదశలో పెరుగుదల చూపినా మద్దతు లభించకపోవడంతో ఈ పెరుగుదల స్థిరపడలేదు. మొత్తంమీద అముదాలలో కేవల స్పాట్ వ్యాపారం జరిగి దోరణి నిదానంగా ఉంది.

అముదాలు (మద్రాస్) ధర పాత్రు స్థాయిలో 188-62 వద్ద ప్రారంభమై 189-12 కి పెరిగి చివరకు 188-50 వద్ద ముగిసింది. (నిన్నటి ముగింపు ధర 188-25.)

వేరుసెనగ, రెడీ 99-50 (నిన్నటి ధర 98-00)

వేరుసెనగ మార్చి రెడీ 42-15 (నిన్న తరర 41-85)

అవిసెలు (మద్రాస్) ముగింపు ధర 162-50 (నిన్న టిధర 162-25)

యూనిట్ ధర

బొంబాయి, డిసెంబరు 27

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపుధరను రేపటినుండి (28 వ తేదీ) 5 పెంచింది.

రేపటి నుండి యూనిట్ అమ్మకపు ధర 10-40 అయితే యూనిట్ తిరిగి కొను గో లు ధర 10-00లో మార్పులేదు.

కలకత్తా స్టాక్ మార్కెట్

కలకత్తా, డిసెంబరు 27

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు ప్రముఖ కంపెనీల షేరు ధరలు మద్దతు లభించిన కారణంగా మరింత పెరిగాయి. అయినా క్రమేణా తగ్గుపాటి ఈ పెరుగుదల కోత పడింది. మొత్తంమీద వ్యాపారం బాగానే జరిగి దోరణి దృఢముగా ఉంది.

ఇండియన్ బరెల్స్ హెచ్చుస్థాయిలో 29.54వద్ద ప్రారంభమై క్రమేణా తగ్గి చివరకు 29-38 వద్ద ముగిసింది. కెమికల్స్ స్టయిల్ మెషినరీ 17-35 వద్ద ప్రారంభమై 17-30కి, వెస్ట్ఫీవర్ విలియమ్స్ 17-10నుండి 17-00కి. ఇండియ 5 శాతపర్పు 2-49 నుండి 2-47కి తగ్గాయి.

జిల్లా బ్యాంకులు 28-50 కి 28-40 నుండి పెరగగా హోరా బ్రదర్స్ 12-25వద్ద మార్పులేకుండా ముగిసింది.

ఓరియంట్ పేపర్స్ 32-00 నుండి 32-20కి పెరగగా శ్రీ గోపాల్ పేపర్స్ 25-10 నుండి 25-00కి తగ్గింది.

మిశ్రమబాణిలో డన్లప్ రబ్బర్స్ 24-10 నుండి 24-05కి, తగ్గగా హిందుస్థాన్ మోటార్స్ 15-84 నుండి 16-02కి, ఇండియన్ అల్యూమినియమ్ 26-65 నుండి 26-70 కి ఇండియన్ కేబుల్స్ 30-40 నుండి 30-50కి, కేశోరామ్ ఇండస్ట్రీస్ 21-10 నుండి 21-40 కి పెరిగాయి.

ముగింపు ధరలు (డిసెంబరు 27)

క్లీయర్డ్ సెక్యూరిటీలు:-

జిల్లా బ్యాంకులు 28-50. డన్లప్ రబ్బర్ 24-05. ఇండియన్ కాపర్స్ 2-47. హిందుస్థాన్ మోటార్స్ 16-02 ఇండియన్ అల్యూమినియమ్ 26-70 ఇండియన్ కేబుల్ 30-50; ఇండియన్ బరన్ 29-38; కె. కె. కాటన్ 6-18; కేశోరామ్ ఇండస్ట్రీస్ 21-40; ఓరియంట్ పేపర్స్ 32-20; రోహ్టాస్ ఇండస్ట్రీస్ 7-72; కాక్ క్లియర్డ్ సెక్యూరిటీలు:- 3 శాతరుణం (1966) 98-85; 4 శాతం రుణం (1970) 98-20.

బ్యాంకులు:- యునైటెడ్ కమర్షియల్ 64-50.

కాటన్స్:- దర్భాంగ్ 28-06.

జూట్స్:- బెంగాల్ 150-00; కాలత్ 1-66; వెస్టర్న్ బెంగాల్ 7-09.

ఇనుపరాళ్లు:- అండ్రూ యూల్ 6-50 ఆక్ల్యాండ్ 132-00. సూరాహా 10-50. మ్యూనెంటల్ 5-81. క్రెస్ట్ ఇన్స్ 2-75.

ఇంజనీరింగ్స్:- బ్రిటానియా 6-69; జయ్ 9-81; మార్షల్స్ 2-84 సరాన్ 7-50. స్టీల్ కంపెనీ 11-63 వెల్మనీ ఆన్ జ్యాండెంబర్ 12-94. మిశ్రమ బాణిలో:-

మెటల్ బాక్సు కేపిటల్ 6-66. బాల్మియాబోథ్రా 18-44. బోర్ హ్యాలీ సిమెంట్స్ 8-41. ఇండియన్ ఎక్స్ప్లోజివ్స్ 22-12. కలకత్తా ఎలక్ట్రిక్ 16-94. అల్యూమినియమ్ కార్పొరేషన్ 10-26 ఆంగ్లో ఇండియన్ 14-06. బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 6-00. ఎలక్ట్రిక్ కన్స్ట్రక్షన్ 18-06. ఇండియన్ ఎలక్ట్రిక్స్ 11-36 హిందుస్థాన్ అల్యూమినియం 21-94. హిందుస్థాన్ లీవర్ 18-62. గుడ్ ఇయర్ టైర్స్ 28-25 హిందుస్థాన్ విల్కింగ్టన్ గ్లాస్ 8-62 ఇండియన్ టోబాకో 9-00. ఇంపీరియల్ టైర్స్ 6-12. ఇండియన్ ఫుడ్ ప్రాడక్ట్స్ 11-87, జె. కె. సింథెటిక్స్ 13-44. జార్జెస్ 70-00; ఇయస్త్రీ టి ఇండస్ట్రీస్ 12-00. మార్టిన్ బర్న్ 31-69 మెటల్ బాక్స్ 28-12. మోహన్ మీకిన్ (బ్రెవరీస్ 14-12. ఎస్. ఎస్. దంకర్ 72-50. ఫిలిప్స్ కార్బన్ 18-81 రాలీ ఇండియా 120-00. హువ్వాలెస్ 12-25. యూనివర్సల్ కేబుల్స్ 15-12. జాన్ హార్డ్ కొత్తది 2-53 యూనివర్సల్ ఇండస్ట్రీస్ అండ్ కాటన్ 6-81. ఆశోక్ లేలాండ్ 1-45. బల్లార్ పూర్ 15-81. తేషశాయి 5-25. స్ట్రాప్రోడక్ట్స్ 9-94. టిటాగడ్ పేపర్స్ 9-50, ఇండియా స్టీమ్ షిప్ 7-56.

టీ:- డిమాఖుసి 12-75.

బ్రోకర్స్ హాటాలాబాణి:- మ్యూనిక్టోరియా 0-52, కలకత్తా ఎలెక్ట్రిక్ 9-00, జార్జెస్ 111-00.

నగర మార్కెట్

హైదరాబాద్ డిసెంబరు 27

రెడీ ధరలు:-

అముదాలు	158-00
అముదం	36-50
వేరుసెనగ	160-00
వేరుసెనగ మార్చి	41-25
వేరుసెనగ విత్తు	44-00

బొంబాయి మార్కెట్

మంగళవారం, 27-12-1966

పెండిరెడి	364-00
లవంగాలు	298-00
మిరియాలు	214-00
పాదరసము	7450-00
పుదీన	124-00
కర్పూరం	25-00

మూసెగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	99-50
నిజాం	10-100
కోరమాండల్ రెడి	104-50
అవిసె చిన్నవి	88-00
అవిసె పెద్దవి రెడి	98-00
అవిసెనూనె రెడి	41-75
అముదాలు (మద్రాస్)	74-00
అముదాలు పెద్దవి	73-00
వేరుసెనగ మార్చి	40-00
అముదం (మొదటి)	37-00
అముదం (రెండవ)	36-50
కొబ్బెరమార్చి రెడి	46-50

వియత్నామ్‌లో పౌర నివాసాలపై అమెరికా బాంబుల వర్షం

న్యూయార్క్ టైమ్స్ ఉప సంపాదకుని వెల్లడి

న్యూయార్క్, డిసెంబర్ 27(ఎ.ఎన్.ఐ) హనోయ్‌కు దక్షిణాన 60 మైళ్ల దూరంలో ఉన్న నామ్‌దిన్ పట్టణంపై అమెరికా విమానాలు నిట్టనిలువు కోడి పలు పార్లు బాంబులు వేసినట్లు తీవ్రంగా 12 464 కిట్టు ధ్వంసమైనాయి. 89 మంది మరణించారు. 405 మంది గాయపడ్డారు ఈ విషయాన్ని హోనోయ్ ప్రాంతంలో పర్యటించిన న్యూయార్క్ టైమ్స్ అసిస్టెంట్ మేనేజింగ్ ఎడిటర్ హారిసన్ ఇ. సాలిస్బరీ కిన్నున్న రోజున నామ్‌దిన్ నుండి పంపిన ఒక వార్తలో తెలిపారు.

"అమెరికా విమానాలు వియత్నాంలో పౌర నివాసాలపై విపరీతంగా బాంబులు కురిపిస్తున్నాయన్న విషయం స్పష్టం. అమెరికా విమానాలు మనుష్యులపై కాక ఉక్కు, కాంక్రీట్ కట్టడాలపైనే బాంబులు వేస్తున్నాయని పెంటాగాన్ జాన్సన్ తేలిక ప్రకటనకు హాస్యపు పరిహాసికి ఏమీ సంబంధం లేదు." అని సాలిస్బరీ వ్రాశారు.

ప్రముఖఆర్థికశాస్త్రవేత్త ఎస్. వి. అయ్యర్ మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 27

సుప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త, హైదరాబాదులోని భారత ఆర్థికశాస్త్ర సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. వి. అయ్యర్ నేటి సాయంకాలం 4-50 గంటలకు ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు.

శ్రీ అయ్యర్‌కు డిసెంబర్ 24వ తేదీన గుండెకొవ్వినట్టింది. ఆయనకు పత్నీ, భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

భారత ఆర్థిక శాస్త్ర సంస్థనుపటిష్టం చేయడానికి ప్రొఫెసర్ అయ్యర్ విశేషంగా కృషిచేశారు. ఆయన స్వభావ నిర్భంగానే అధ్యాపకుడు. ఆయన సేవలను వినియోగించుకోవడానికై ఇంటనగరాలలోని అనేక సంస్థలు ప్రయత్నించాయి.

రాష్ట్రప్రభుత్వం నియమించిన వివిధ హోదాదారుల ధరలసూచిక నిర్ణయ సంఘానికి ఆయన అధ్యక్షుడుగా పనిచేశారు. రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన ఇతర అనేక కార్యక్రమాలలో ఆయన వివిధ విధాల తోడ్పడ్డారు.

హైదరాబాదు రోటరీ క్లబ్బు కు ఆయన సంవత్సరం అధ్యక్షుడుగా ఉన్నారు.

డాక్టర్ భార్గవ భౌతికకాయానికి అంత్యక్రియలు

చండీగఢ్, డిసెంబర్ 27 (యు.ఎన్.ఐ) గోవిందర్ భార్గవ భౌతికకాయానికి నేడిక్కడ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారు.

ఎరువుల ఫ్యాక్టరీ రాష్ట్రానికి లభించేటట్టు కృషి అవసరం

ప్రభుత్వానికి జి. చంద్రశేఖరం విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 27

సహకారపద్ధతిపై ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించడానికి అమెరికా సహకార సమితి దృష్టిలో ఉన్న ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ కూడా చేరి ఉన్నందుకు రాష్ట్ర సహకారసమితి అధ్యక్షుడు శ్రీ జి. చంద్రశేఖరం నేడు హర్షం ప్రకటించారు.

శ్రీ చంద్రశేఖరం నేడిక్కడ జారీ చేసిన ప్రకటనలో, సహకార ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు అమెరికా సహకార సమితి చేసిన ప్రతిపాదన సంవత్సరానికి పైగా పరిశీలనలో ఉన్నదని చెప్పారు. అయితే, ఈ ప్రతిపాదన పరిశీలనకై భారతదేశం సందర్శించిన అమెరికన్ నిపుణులబృందం పర్యటనకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ను చేర్చనేలేదనీ, అందుకు కారణాలు విదితమేయనీ అన్నారు. ఫ్యాక్టరీ స్థాపనకు ఆంధ్రప్రదేశ్ లోఉన్న వసతులను, అవకాశాలను పరిశీలించకుండానే నివేదికను తయారుచేయడం ఒరుగుతున్నదని తెలుసుకొని కేంద్రపరిశ్రమలశాఖ మంత్రి తొక్కేటం చేసుకున్నందుకు శ్రీ చంద్రశేఖరం కృతజ్ఞత వెలిబుచ్చారు. తత్ఫలితంగా, నివేదికల బృందం అభ్యుదయపథం ఆంధ్రప్రదేశ్ సందర్శించినదని ఆ ప్రకటనలో చెప్పారు.

